


https://www.sreechakranews.com


# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 171 | కర్నూలు | శుక్రవారం జూలై 18 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




నంద్యాల, జులై 17(శ్రీచక్ర) : మల్యాల వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం నుంచి మూడు పంపుల ద్వారా నీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (అఓ అష్ట్రజీనిటతీజీఎజీఎబీ ఔజీతిటబీ) విడుదల చేశారు. ఈరోజు (గురువారం) మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద పూజలు నిర్వహించిన అనంతరం స్విచ్ఛాన్ చేసి హంద్రీ - నీవా కాల్వలకు నీటిని విడుదల చేశారు సీఎం. శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి సీమ జిల్లాలకు హంద్రీ - నీవా కాల్వ ద్వారా నీరు విడుదలయ్యాయి. ఆపై మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని ముఖ్యమంత్రి సందర్శించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి సీమ జిల్లాలకు వివిధ కాల్వలకు.. రిజర్వాయర్లకు విడుదల చేసిన నీటిని సక్రమంగా వినియోగించుకునేలా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు. ఇరిగేషన్ శాఖ అంటే ప్రాజెక్టులు, కాల్వలే కాకుండా భూగర్భ జలాల వినియోగం వంటివి కూడా చూసుకోవాలన్నారు. తిరుపతి వద్ద గాలేరు -నగరి, హంద్రీ- నీవా,సోమశిల-స్వర్ణముఖి కలిసేలా ప్రణాళికలు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల బీసీ జనార్దన్ రెడ్డి, ఫరూక్, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25లో ఏపీకి ఐదు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు..

న్యూఢిల్లీ జూలై 17(శ్రీచక్ర) :కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుని వావ్ అనిపించింది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో రాష్ట్రం నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్‌తో పాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయపూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెల మూడో శనివారం నియోజకవర్గంలో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు రాష్ట్రం సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి వెల్లడించారు.

**తెలంగాణలో** ఇదే సమయంలో తెలంగాణ నుంచి క్లీనెస్ట్ కంటోన్మెంట్ బోర్డ్ విభాగంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ మొదటి స్థానాన్ని సొంతం చేసుకుంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ వ్యర్థాల రహిత నగరం విభాగంలో 7 స్టార్ రేటింగ్ సాధించి, గతంలో ఉన్న 5 స్టార్ రేటింగ్‌ను మెరుగుపరుచుకుని సత్తా చాటింది. అంతేకాదు, ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్ జాబితాలోనూ హైదరాబాద్ తన స్థానాన్ని నిలబెట్టుకుంది.



**ఈ సారి మొత్తం అవార్డులు..** స్వచ్ఛ సర్వేక్షణ్ 2024?25.. 9వ ఎడిషన్ వేడుక ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేత నగరాలకు అవార్డులను అందజేశారు. ఈ సర్వేలో 4,500కి పైగా నగరాలను10 ప్రమాణాలు,54 సూచికల ఆధారంగా పరిశీలించారు. ఈ సంవత్సరం అవార్డులను4 విభాగాలలో ప్రదానం చేశారు. ఎ) సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలు, బి) 5 జనాభా వర్గాలలో టాప్ 3 క్లీన్ సిటీలు,సి) ప్రత్యేక వర్గం గంగా నగరం, కంటోన్మెంట్ బోర్డు, సఫాయి మిత్ర సురక్ష, మహా కుంభ్, డి) రాష్ట్ర స్థాయి అవార్డు, ప్రామిసింగ్ క్లీన్ సిటీ ఆఫ్ స్టేట్/యుటి. ఈ ఏడాది మొత్తం 78 అవార్డులు ప్రదానం చేశారు.

**నోయిడా కూడా..** కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఓనీఊజం) ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ (ాఃఓ-జ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకలో దేశవ్యాప్తంగా మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఇండోర్ తన అసాధారణ పనితీరుతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. రెండో స్థానంలో సూరత్, మూడో స్థానంలో నవీ ముంబై నిలిచాయి. 3-10 లక్షల జనాభా ఉన్న నగరాల విభాగంలో నోయిడా మొదటి స్థానంలో ఉండగా, చండీగఢ్, మైసూర్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. తెలుగు రాష్ట్రాల నుంచి విజయవాడ కూడా ఈ జాబితాలో స్థానం సంపాదించి అదరగొట్టింది.

# సీమకు నీళ్ల కష్టాలు ఉండవు..



నంద్యాల, జూలై 17(శ్రీచక్ర) )మల్యాల - నందికొట్కూరు మండలం గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం హెచ్ఎన్ఎస్ఎస్ పంపింగ్ స్టేషన్ వన్‌నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వకు శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మల్యాలలోని హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడురాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు మంగళ వాయిద్యాలతో ఆహ్వానం పలికి.. వేదమంత్రాలతో పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ ఎస్ ప్రాజెక్టుకు సంబంధించి జల వనరుల శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు యొక్క అలైన్మెంట్ ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులు ముఖ్యమంత్రి వర్యులకు వివరించారు. అలాగే పంపింగ్ స్టేషన్ వ్యూ పాయింట్ నుంచి నీటిని పరిశీలించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పిమ్మట పంపింగ్ స్టేషన్ లో స్విచ్ ఆన్ చేసి శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు. అనంతరం ప్రాజెక్టు పైకి చేరుకొని మల్యాల ఎత్తిపోతల వద్ద హంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి, రైతుల హర్షద్వానాల మధ్య పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితోపాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫారూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అధిరాజ్ సింగ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, జల వనరుల శాఖ సీఈలు ఎస్.కబీర్ భాష, నాగరాజు, టీజీపీ ఎస్ఈ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఈ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాధ్, ప్రాజెక్టు ఈఈలు, డిఇలు, నీటి సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి మంత్రి లోకేష్ అండ

అమరావతి, జులై 17(శ్రీచక్ర) : ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ (ఓతినితిబవివతీ ఔజీతీజీ ఒనీనివబష్ట్ర) అండగా నిలిచారు. రాయలసీమలో బోయ నరసింహులు కుటుంబం ఫ్యాక్షన్ భూతానికి బలి అయ్యింది. ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురు కిరాతకంగా హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో బోయ నరసింహులు కుటుంబాన్ని మంత్రి లోకేష్.. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కాగా.. రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటుంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారి కాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. బాలుడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు బోయ నరసింహులు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమిపై బురదజల్లడమే జగన్ పని

## గతంలో చేసిన అకృత్యాలను మరచి విమర్శలు
## జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

విజయవాడ,జూలై17(శ్రీచక్ర) : కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని జగన్ చూస్తున్నారు అని హోం మంత్రి వంగలపూడి ఆరోపించారు. గతంలో చేసిన అకృత్యాలను మరచి అదేపనిగా జగన్, ఆయన అనుయాయులు విమర్శలు చేస్తున్నారని అనిత మండిపడ్డారు. ఈ మేరకు కృష్ణా జిల్లాలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేసింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పర్యటనలను అడ్డుకున్నది మీరు కదా?.. నా మీద ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు.. అవినీతి, అరాచకానికి మీరు విత్తనం వేశారు.. వివేకా హత్యతో ఆ విత్తనం పెరిగింది.. సినిమా డైలాగు బ్యానర్ లో వేస్తే తప్పుకాదు అంటున్నారు.. మరి, గతంలో పట్టాభి బోస్ డీకే అంటే ఎందుకు అరెస్ట్ చేశారు అని ప్రశ్నించారు. మా కార్యకర్తలకు పునకాలు వచాయి.. అందుకే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని అన్నారు.. బోస్ డీకే కూడా సినిమా డైలాగ్ కదా?.. రప్పా రప్పా అంటూ నరుకూతామంటే కేసులు పెట్టారా అని మంత్రి అనిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మా వాళ్ళు నా మాట వినరు అంటూ బెదిరిస్తున్నారా అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పేర్ని నాని నోటికి వచ్చినట్లు- మాట్లాడుతున్నారు.. కుటుంబ సభ్యులను కూడా విమర్శిస్తున్నారు.. చీకటిలో వేసెయ్యలా.. చంద్రబాబు ఇంకా ఎంతకాలం బతుకుతాడు అంటున్నాడు..వైసీపీ వాళ్లు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏం మాట్లాడినా చెల్లుబాటు-అవుతుందని అనుకుంటే ఎలా?..గత ప్రభుత్వంలో పెట్టిన కేసులపై.. ఇప్పుడు నమోదు అవుతున్న కేసులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని జగన్ అంటున్నారు..ఆయనప్రశాంతి రెడ్డిని ఎలాంటి మాటలు అన్నారో గమనించారాఅని అన్నారు. ప్రసన్న వ్యాఖ్యలను కోర్టు కూడా తప్పుబట్టింది.. సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి మాట్లాడిన వ్యక్తి జగన్.. ఆయన నుంచి మంచిని ఆశించడం సరికాదు అని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేసారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శుక్రవారం జూలై 18 2025


# సంపాదకీయం

## హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష!

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జగన్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగుప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసురుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి.

## పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ స్థలం కేటాయించడంపై హర్షం

### కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల గుప్తా.



రామచంద్రపురం, జూలై 17( శ్రీచక్ర)కూటమి ప్రభుత్వానికి అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ స్థలం కేటాయించడంపై కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల గుప్తా హర్ష వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారంమండపేట ఒకటవ వార్డులో కాలువ వంతెన వద్ద పొట్టి శ్రీరాములు ,మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు.కోనసీమ ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘ ఆర్యవైశ్యులు ఈసందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ,పూలదండలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారుకూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్టుకు అమరావతిలో స్థలం కేటాయిస్తూ సీఆర్‌డీఏ సీఎం చంద్రబాబు హామీ మేరకు శాకమూరు పార్కులో 6.8 ఎకరాలు కేటాయించారు .మంత్రి నారాయణ చేతుల మీదుగా భూమి కేటాయింపు పత్రాలను అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు డూండీ రాకేశ్ స్వీకరించారు. 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు స్మృతి వనంను ట్రస్టు ఏర్పాటు చేయనుంది. ఈ స్థలంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ,ఆయన స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ స్మృతి వనం ఏర్పాటు చేయడంపై ఆంధ్ర రాష్ట్ర వైశ్యులందరూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆత్మకు శాంతి చేకూరుతుందని వైశ్యులంతా ఆశిస్తున్నారు.మార్చి 2026లోగా స్మృతి వనం ఏర్పాటు చేయాలని మంత్రి నారాయణ ట్రస్టుకు సూచించారు.కూటమి ప్రభుత్వ సారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ గుప్తా వైస్ ప్రెసిడెంట్ కంచర్ల వీర వెంకట ప్రసాద్ పి ఆర్ ఓ నాలం కిట్టు వాసవి సేవా చైర్మన్ కేశవరపు శ్రీనివాసరావుసోషల్ మీడియా చైర్మెన్ మద్దుల సుబ్బారావు మండపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్లకూరి శ్రీనివాస్ , గాది శ్యామల రావు, పట్నాల సురేష్ , బోనగిరి బాబ్జి,బలబద్రపు రాజు,కంచర్ల రాజు , వాకచర్ల వీరభద్రరావు ,వెత్సా సుబ్బారావు, గ్రంధి శ్రీనివాస్ ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్భాటాలు వద్దు- సమాజ సేవకు పాటుపడ దాం : నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి హితవు





కాజులూరు, జూలై 17(శ్రీచక్ర) డబ్బులుంటే ఆర్భాటాలకు పోవద్దని ఎంతో కొంత సమాజసేవకు వినియోగించాలని తన పుట్టినరోజు పురస్కరించుకుని కాజులూరు మండలం మొగలి పాలెం గ్రామానికి చెందిన నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు . ఈ మేరకు గురువారం సామాన్యంగా డబ్బు ఉన్నవాళ్లు పుట్టినరోజు వేడుకలు మనం ఎన్నోసార్లు చూసుంటాం లక్షల్లో వేళల్లో డబ్బులు కేకులకు, భోజనాలకు, పార్టీలకు, తగిలిస్తూ తమ గొప్పతనాన్ని చాటి చెప్పుకోవడానికి ప్రయత్నం చేసే ఎంతోమందిని చూసి ఉంటాం కానీ ఈరోజు నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటాలకు పోకుండా తన వంతు సమాజ సేవకు కృషి చేయాలని తన పుట్టినరోజు వేడుకన తన కుటుంబంతో కలిసి కాకినాడ రూరల్ రాయుడుపాలెంలో ఉన్న చంద్ర సుబ్బయమ్మ రోటరీ ఆశ్రమ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమానికి విచ్చేయగా వారికి నల్లమిల్లి మాచారెడ్డి, రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఓల్డ్ ఏజ్ హోమ్ చైర్మన్ డాక్టర్ సతీష్ స్వాగతం పలికారు. అనంతరం వైసిపి నాయకుడు కర్రీ వీర్రెడ్డి (చినబాబు) పాల్గొని నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి కి శాలువా కప్పి పుట్టినరోజు కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి కుటుంబ సభ్యులందరూ భోజన సౌకర్యం కల్పించారు. అనంతరం అక్కడే వృద్ధులకు ఒక్కొక్కరికి రెండు సెట్లు బెడ్ షీట్లు, టవల్స్, మరియు 15 నీల్ కమల్ స్టూల్స్ ను , వారి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమం చైర్మన్ సతీష్ మాట్లాడుతూ చాలామంది తమ పుట్టినరోజు వేడుకలను ఇంటిలో జరుపుకొని ఆనందాన్ని పొందుతారని అయితే మన నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి వృద్ధాశ్రమల్లో నిర్వహించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని అన్నారు. అనంతరం నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బతకాలంటే డబ్బు ఎంతో ముఖ్యమని అయితే ఆ డబ్బు మనుషుల్లో ఉన్న ప్రేమను చంపేస్తుందని తల్లిదండ్రులను చూసుకోలేని పరిస్థితిలో ఇప్పటి పిల్లలు ఉన్నారని ఎక్కడో వృద్ధాశ్రమంలో వదిలేసి వెళ్లిపోయి నెలకు సంవత్సరానికి వచ్చి తమ ప్రేమను తల్లిదండ్రులకు చూపించకుండా డబ్బులు కట్టి పోవడం చూస్తున్నామని ఇప్పటికైనా ఇటువంటి వృద్ధాశ్రమాలు తగ్గాలంటే పిల్లల్లో మార్పు రావాలని అంతేకాక ప్రతి ఒక్క ధనవంతుడు తమ పుట్టినరోజు పెళ్లిరోజువేడుకలను ఇలాంటి వృద్ధుల మధ్య నిర్వహించుకుంటే వారికి ఎంతో ఆనందాన్ని కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు ఈశ్వర్ రెడ్డి, లంకా సాయిబాబు, బడి రెడ్డి వెంకన్న ,రోటేరియన్ నల్లమిల్లి మాచారెడ్డి,రోటేరియన్ బుజ్జి, కర్రీ చిన్నబాబు, కిషోర్ రెడ్డి, డాల్ఫిన్ హోటల్ అధినేత బదిరెడ్డి వెంకన్న, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను అప్రమత్తం చేయాలి. రాజ్యసభ సభ్యులు బోస్







రామచంద్రపురం, జూలై 17( శ్రీచక్ర)కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మోసపూరిత హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, అలాగే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి తెలియజేయాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు ఈమేరకు గురువారం రామచంద్రపురం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీధర్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైయస్ ఆర్ సిపి రామచంద్రాపురం పట్టణ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమనికి నియోజకవర్గ ఇంచార్జ్ , అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్,రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్ పాల్గొన్నారుసూర్య ప్రకాష్ , బోస్ మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలను తెలియజేసి, కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీల పట్ల ప్రజలందరినీ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమం వార్డుల స్థాయిలో కూడా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కుడుపూడి శ్రీనివాస్ రావు ,మున్సిపాలిటీ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి ,జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి , కౌన్సిలర్స్ , సీనియర్ నాయకులు, ఆపార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## ప్రజలను మోసం చేస్తున్నకూటమి నేతలు: బొత్స

ఏలూరు,జూలై17 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ ఆరోపించారు. తాట తీస్తాం, తోలు తీస్తాం, మక్కెలు ఇరగగొడతాం అంటారు.. మీరు ఎవరి మక్కెలు ఇరగగొడతారు? అని ప్రశ్నించారు. మేము అంత ఖాళీగా కూర్చొన్నామా? అంత చేతకాని వాళ్లమా? మాకేం రాదా? అని బొత్సా ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించిన మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక, మేము ప్రజాస్వామ్యాన్ని నమ్మేవాళ్లం, చట్టం మీద గౌరవం ఉన్న వాళ్లం అని బొత్స అన్నారు. మీలాగ వచ్చి చట్టాలతో చీట్ చెయ్యాలని చూస్తే ఊరుకోం అని హెచ్చరించారు. రైతులు, మహిళలంటే గౌరవంతో ముందుకెళ్లేదే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు.

# జనాభా పెంపుపై సర్కార్ దృష్టి

విశాఖపట్టణం, జూలై 17, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మధ్య ఎక్కువగా ఆందోళన చెందుతున్న విషయం జనాభా తగ్గుదల. ఏపీ జనాభా పెరుగుదల ఆశించిన స్థాయిలో ఉండటం లేదని.. ఇలాగైతే భవిష్యత్తులో ఊర్లు ఉ ండవంటూ చంద్రబాబు పలు సందర్భాలలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగానూ చంద్రబాబు మరోసారి ఇదే విషయాన్ని ప్రస్తావించారు. అయితే చంద్రబాబు ఆందోళన వెనుక అనేక కారణాలు ఉన్నాయి.చంద్రబాబు నాయుడు గతంలో జనాభా నియంత్రణ విధానాన్ని గట్టిగా సమర్థించారు. అధిక జనాభా వల్ల ఇబ్బందులు తప్పవన్న ఆయన.. ఒక్కరు ముద్దు అనే విధానాన్ని పాటించాలని అప్పట్లో పిలుపునిచ్చారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోవడంతో చంద్రబాబు స్టాండ్ మారింది. పిల్లల్ని కనండి.. అవసరమైతే ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఏపీలో జనాభా పెరుగుదల రేటు తగ్గడం మంచిది కాదని.. సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కొత్త జంటలు పిల్లలను కనాలని ఆయన సూచిస్తున్నారు.చంద్రబాబు ఈ మధ్య ఓ అడుగు ముందుకేసి.. ముగ్గురు కంటే ఎక్కువమంది పిల్లలను కన్నవారే నిజమైన దేశభక్తులు అనే వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని.. జనాభా స్థిరత్వం కోసం సంతానోత్పత్తి రేటు 2.1గా ఉండాల్సి ఉ ండగా.. ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.7గా ఉందని చంద్రబాబు చెబుతున్నారు.చంద్రబాబు ఎందుకిలా పిల్లలను కనమని చెప్తున్నారో చైనా, జపాన్ దేశాలను చూస్తే అర్థమవుతుందని విశ్లేషకులు చెప్తున్నారు. ఎందుకంటే పిల్లల్ని కనే జంటలకు ఈ దేశాల్లో ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. 'ఒక్కరు ముద్దు – ఇద్దర వద్దు' అంటూ గతంలో పిలుపునిచ్చిన కమ్యూనిస్టు దేశం చైనా.. ఇప్పుడు యువ జనాభా తగ్గుదలతో ఇబ్బందులు పడుతోంది. పనిచేసే యువకుల సంఖ్య తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో చైనా ఆర్థిక రంగం మీద ఆ ప్రభావం పడుతోంది. దీంతో అప్రమత్తమైన బీజింగ్ పాలకులు పిల్లలను కనాలని చైనీయులను కోరుతున్నారు. పిల్లలను కనే వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. చైనాలోని

### ఇద్దరిని కంటే ఎక్కువ మందైతే ప్రోత్సాహకాలు

ఇన్నర్ మంగోలియాలో.. రెండో బిడ్డను కన్న జంటకు 50 వేల యువాన్లు అందిస్తున్నారు. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ.6 లక్షలు. ఇక మూడో బిడ్డను కన్న దంపతులకు లక్ష యువాన్లు అందిస్తోంది అక్కడి ప్రభుత్వం.చైనాలోని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు.. పిల్లలను కనే జంటల కోసం ఇలాంటి రాయితీలను ఇప్పటికే ప్రకటించాయి. ఇల్లు కట్టుకోవడానికీ రాయితీలు అందిస్తున్నారు. పుట్టే ప్రతి బిడ్డకు ఏడాదికి 3600 యువాన్ల చొప్పున.. మూడేళ్లపాటు ఇవ్వాలనే యోచనలో చైనా ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. ఆ లెక్కన పుట్టే ప్రతి బిడ్డకు కూడా మన భారతీయ కరెన్సీ ప్రకారం ఏటా రూ.43000 ఇవ్వాలనే ఆలోచన చైనా ప్రభుత్వం చేస్తోంది.ఒక దేశం లేదా రాష్ట్రంలో జనాభా స్థిరంగా పెరగకపోతే అది దాని ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. పెరిగిన మౌలిక వసతులు, వైద్యారోగ్య రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా.. సగటు మనిషి ఆయుర్దాయం పెరిగింది. అలాగే మారుతున్న జీవన శైలి, విపరీతంగా పెరుగుతున్న ఖర్చులు, చిన్న కుటుంబాల కారణంగా నేటి యువత పెళ్లి పట్ల, పిల్లలను కనడం పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా ఏటేటా వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. పనిచేసే యువ జనాభా తగ్గుముఖం పడుతోంది. దీంతో ఉత్పత్తి తగ్గి.. ఆర్థిక వ్యవస్థలో వేగం తగ్గుతుంది. పనిచేసే వారి సంఖ్య తగ్గితే అది ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలాగే వృద్ధుల సంరక్షణ కోసం చేసే ఖర్చు కూడా ప్రభుత్వాలకు భారంగా మారుతుంది.ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే సంతానోత్పత్తి రేటు తగ్గుతోందనేది చంద్రబాబు ఆందోళన. పరిస్థితి ఇలాగే కొనసాగితే మన రాష్ట్రంలోనూ యువత తగ్గిపోతారని చంద్రబాబు అంటున్నారు. ఇందులో రాజకీయ కోణం కూడా లేకపోలేదు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే అధిక జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ ఎంపీ సీట్లు వస్తాయని.. ఇన్నాళ్లు కుటుంబ నియంత్రణను పటిష్టంగా అమలు చేసిన తమకు పార్లమెంట్‌లో ప్రాధాన్యత తగ్గుతుందనేది దక్షిణాది రాష్ట్రాల ఆందోళన. దీంతో తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం పిల్లలను కనాలని పిలుపునిస్తున్నారు.ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేకపోయేది. ఈ చట్టంలో చంద్రబాబు మార్పులు చేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల మాతృత్వ సెలవులు, పితృత్వ సెలవుల విషయంలోనూ ఏపీ ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అయితే జనాభా పెరుగుదల కోసం చంద్రబాబు చెప్తున్న కారణాలపైనా భిన్నమైన వాదనలు ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా ఉన్న చైనాను ఇండియా వెనక్కి నెట్టింది. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ జనాభాకు అవసరమైన మౌలిక వసతులు.. కూడు, గూడు, గుడ్డ లాంటి కనీస అవసరాలు అందని అభాగ్యులు కూడా మనదేశంలో ఉ న్నారు. వీరికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉంది.అలాగే ప్రస్తుతం విద్య, వైద్యం మనదేశంలో చాలా ఖరీదైన వ్యవహారంగా మారిపోయింది. జీవన వ్యయం కూడా భారీగా పెరిగింది. దీంతో భార్యాభర్తలిద్దరూ పని చేస్తే గానీ పిల్లలను చదివించలేని పరిస్థితి. ఇప్పటికే ఉపాధి కోసం యువ జంటలు నగరాల్లో నివాసం ఉ ంటుండగా.. పెద్దలు మాత్రం సొంతూర్లలో ఉంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇద్దరికి మించి పిల్లలను కనడం సాధ్యమేనా అనే ప్రశ్న వినిపిస్తోంది. చిన్న ఊళ్లలోనూ ఖర్చులు బాగా పెరిగిపోయా యి. పిల్లలను కంటూ పోతే.. వారి బాగోగులు ఎవరు చూసుకు ంటారు అని ప్రశ్నించే వారూ ఉన్నారు.ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలను కనడానికి యువ జంటలు ముందుకు రావాలంటే.. ప్రభుత్వం నుంచి మరిన్ని ప్రోత్సాహకాలు ప్రకటించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తల్లికి వందనం వంటి పథకాల ద్వారా చిన్నారుల చదువుకు ఆర్థిక భరోసా అందిస్తున్న ప్పటికీ.. అది పిల్లల చదువు కోసమే ఖర్చయ్యే పరిస్థితి.

## మంత్రి నారా లోకేష్ ని కలిసిన ఏపీ ఎస్డీ సీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



విజయవాడ, జూలై 17 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబుని మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి ఉండవల్లి లోని వారి నివాసంలో సోమవారం కలిశారు. డోన్ నియోజకవర్గంలో కష్టపడిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ పదవులు ఇవ్వాలని ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కోరారు. యువగళం పాదయాత్రలో ప్యాపిలి పట్టణంలో 900కి.మీ శిలాఫలకం ఆవిష్కరణ చేసినపుడు గుండాల ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మిస్తామన్నా ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా డోన్ నియోజకవర్గం ప్రస్తుత పరిస్థితుల గురించి మాట్లాడటం జరిగింది

## ఆర్థోపెడిక్ డాక్టర్ చీమల విక్రమ్ రెడ్డి నేడు కోటకు రాక

కోట జూలై 17 (శ్రీ చక్ర): అపోలో హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్,అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ నెల్లూరు నుండి అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు గురువారం కోట మండలంలోని జనతా క్లినిక్ ఆసుపత్రికి రానున్నట్లు జనతా క్లినిక్ డాక్టర్ ఎమ్. జగదీష్,డాక్టర్ ఉమేరాలు తెలిపారు. ఈ సందర్భంగా జనతా క్లినిక్ డాక్టర్ ఎమ్. జగదీష్ మాట్లాడుతూ కోట,వాకాడు, చిట్టమూరు,చిల్లకూరు మండలాల పరిధిలో కీళ్ళవాతం వెన్నెముక కు సంబంధించిన జబ్బులు మోకాళ్ళ నొప్పులు,ఎముక నొప్పులు,మోకాళ్ళ కీళు మార్పిడి టోన్ ట్యూమర్ జబ్బులు కి హోల్ ఆపరేషన్లు,మోకాళ్లు నొప్పులు, నడుము నొప్పి,సయాటికా,మెడ నొప్పి భుజమునొప్పి మొదలగు అన్ని రకాల సమస్యలతో ఉన్నవారు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుండి 12 గంటల వరకు ఆర్థోపెడిక్ డాక్టర్ విక్రమ్ రెడ్డి అందుబాటులో ఉంటారని తెలియజేశారు. అదేవిధంగా పై సమస్యలు ఉన్నవారు ఆసుపత్రికి వచ్చి పరీక్షలు,చికిత్సలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోబోటిక్ సహాయంతో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయబడుతుందన్నారు. పాత రిపోర్టులు ఉన్న ఎడల తమ వెంట తప్పక తీసుకుని మాస్క్ ధరించి రావాలని తెలిపారు. అపాయింట్మెంట్ కొరకు సంప్రదించవలసిన నంబర్ 7660018711.

## చింతపల్లి వీరభద్రరావు ఆధ్వర్యంలో సూపర్ పాలన ప్రచారం

### అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలపై కరపత్రాలు పంపిణీ

రామచంద్రపురం జూలై 17 ( శ్రీ చక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాల, పేదల సంక్షేమం పలు పథకాల అమలు, పలు అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేసి సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామస్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. చింతపల్లి వీరభద్రరావు మాట్లాడుతూ ఎన్నికలలో చేసిన సూపర్ సిక్స్ పథకాల వాగ్దానాలను అమలు చేసి ప్రజల మనసులలో వెలుగును నింపిన కూటమి ప్రభుత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చోడిశెట్టి పాండు రంగారావు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి విభాగంలో ప్రతిష్టాత్మక " సి యస్ ఆర్ టైమ్స్ అవార్డ్ 2025 " అవార్డును అందుకున్న రాజన్న ఫౌండేషన్

తిరుపతి,జూలై 17(శ్రీచక్ర):అమర రాజా కంపెనీ సౌజన్యంతో నడిచే రాజన్న ఫౌండేషన్ మిషన్ కి వికాసిత్ భారత్ లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పాత్ర 2047 లో భాగంగా,గ్రామీణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి విభాగంలో ప్రతిష్టాత్మకమైన "సి యస్ ఆర్ టైమ్స్ అవార్డ్ 2025 నీ అందుకున్నది. ఈ అవార్డ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి, ప్రత్యేకంగా గ్రామీణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగంలో రాజన్న ఫౌండేషన్ అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈరోజు దేశ రాజధాని న్యూఢిల్లీ లోని లిమిరోడియన్ హోటల్ నందు ప్రముఖ సి ఎస్ ఆర్ మార్కెటింగ్ మరియు బ్రాండ్ హానాక్ సంస్థ వారిచే గ్లోబల్ సి ఎస్ ఆర్ అవార్డ్స్ 2025 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డుని రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, కేంద్ర ఉపరితల మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. గ్రామీణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగంలో ముఖ్యంగా రాజన్న ఫౌండేషన్ ద్వారా నిర్మించిన వాటర్ చెక్ డాన్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఉచిత వైద్య సేవలు,తాగునీటి సౌకర్యాలు మరియు పశు సంవర్ధక ఆసుపత్రి ఇతర సేవలు అందించడం ద్వారా వారికి మెరుగైన జీవనోపాధి అవకాశాలను పొందడంలో రాజన్న ఫౌండేషన్ యొక్క




చొరవలకి గానూ ఈ అవార్డును అందించి గౌరవించినది. ఈ అవార్డు అందుకోవడం పట్ల రాజన్న ఫౌండేషన్ ఫౌండర్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ "గ్రామీణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగంలో మా సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకోవడం మాకు సంతోషంగా ఉంది, మా కార్యక్రమాలు ద్వారా గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయని మా సంస్థ ఎల్లప్పుడూ దృష్టిలో పెట్టుకొని తద్వారా మా వంతు కృషి చేస్తున్నాము ముందు కూడా చేస్తుంటాము మరియు ఈ అవార్డు రావడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల అమర రాజా సంస్థల చైర్మన్ గల్లా జయదేవ్ మాట్లాడుతూ "ఈ అవార్డు అందుకోవడం ద్వారా మా అమర రాజా రాజన్న ఫౌండేషన్ సంస్థ ద్వారా సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించేందుకు రాజన్న ఫౌండేషన్ యొక్క నిబద్ధతకు నిదర్శనం మరియు అదేవిధంగా రాబోవు కాలంలో రాజన్న ఫౌండేషన్ ద్వారా అనేక రంగాలలో విశిష్టమైన సేవలు అందిస్తామని" అని అన్నారు.

## శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో 'లో-ఓల్టేజ్' కష్టాలకు చెక్...,

**కోటలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీకి 100కేవి ట్రాన్స్ఫార్మర్ మంజూరు...,**
**ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకై స్థలపరిశీలన చేసిన కోట మాజీ ఎంపీపీ వినోద్ కుమార్ రెడ్డి...,**
**గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు...,**
**హర్షం వ్యక్తం చేసిన శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ వాసులు..,**




కోటలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో100కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకై స్థల పరిశీలన చేస్తున్న నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి

కోట జూలై 17 (శ్రీ చక్ర) : కోట మండలం కోట పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకై కోట మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. గురువారం శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీకి చెందిన గిరిజనులతో కలిసి ఆయన కాలనీలో పర్యటించి పలు ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక గిరిజనులందరికి ఆమోదయోగమైన ప్రదేశంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోట పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మమ్మగిరిజన కాలనీలో ఎంతోకాలంగా లో-ఓల్టేజ్ సమస్య ఉందని అన్నారు. ఇక్కడి లో-ఓల్టేజ్ సమస్య గూర్చి కాలనీ వాసులు తన వద్దకు వచ్చి పలుమార్లు తమ బాధలు చెప్పుకుని వాపోయారని తెలిపారు. దీంతో గత నెలలో తాను గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి వివరించడంతో ఎమ్మెల్యే 100 కెవి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించారని అన్నారు. ఈ క్రమంలో శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకై ఈరోజు ఇక్కడకొచ్చి స్థల పరిశీలన చేసినట్టు వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ మంజూరు అయిందని తెలుపడంతో తమ ప్రాంతంలో లో-ఓల్టేజ్ సమస్య తీరిందని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఏడీకి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వెంట కోట సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్, కోట మాజీ ఎంపీటీసీ తిరుమల శెట్టి ప్రసాద్, గూడూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దవరం సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పాదార్తి. కోటేశ్వరరెడ్డి...,

**విధేయుడు కి పట్టం కట్టిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్..,**
**టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీ లో కొనసాగుతున్న పాదార్తి..,**
**సొసైటీ అధ్యక్షులు గా పదవి ఇచ్చిన సియం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే పాశం కృతజ్ఞతలు :పాదార్తి కోటేశ్వరరెడ్డి..,**
**సొసైటీ అధ్యక్షులు గా బాధ్యత లు చేపట్టిన పాదార్తికి అభినందనలు వెల్లువ..,**

కోటజూలై17 (శ్రీ చక్ర): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ పార్టీ విధేయుడు గా పేరు ప్రఖ్యాతలు గడియించి, మృధుస్వభావిగా, అందరివాడు గా పేరు తెచ్చుకోన్న తిరుపతి జిల్లా, కోట మండలం,పుచ్చలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా కార్యదర్శి పాదార్తి కోటేశ్వరరెడ్డి కోటమండల సిద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్‌గా నియమితులయ్యారు. గురువారం సిద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) కార్యాలయం లో చైర్మన్ గా పాదార్తి కోటేశ్వరరెడ్డి బాధ్యతలుచేపట్టారు. అధికారులు సమక్షంలో చైర్మన్ గా సంతకం చేశారు. ఈసందర్భంగాటీడీపీ,జనసేన,బిజెపికూటమినాయుకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువా లు కప్పి పూల మాలలు, పుష్ప గుచ్చలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు గా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు కోటేశ్వరరెడ్డి,ఈ పదవి లభించడంలో ప్రత్యేకంగా సహకరించిన టీడీపీ శ్రేణులు కు ధన్యవాదములు తెలిపారు. టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి విధేయుడు పాదార్తి...,తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి టీడీపీ ఉన్నతికి కృషి చేస్తూ అహర్నిశలు పార్టీ కోసం శ్రమించిన గొప్ప నాయకుడు పాదార్తి కోటేశ్వరరెడ్డి, కార్యకర్త స్థాయి నుండి మండల స్థాయి పదవులు, జిల్లా స్థాయి పదవులు



అలంకరించి అ పదవులకు వన్నె తెచ్చారు. మూడు పర్యాయాలు కోట మండలం టిడిపి అధ్యక్షులు గా బాధ్యత లు చేపట్టి సమర్థ వంతంగా బాధ్యత లు నిర్వహించారు. 2004 నుండి2014 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రతీ పక్ష హోదా లో పనిచేసి పార్టీ నాయుకులు, కార్యకర్తలు ను కాపాడుకోన్నారు. ఎన్నో అలుపెరుగనిపోరాటం చేశారు. నాటి మాజీ మంత్రులు బల్లి దుర్గ ప్రసాద్ రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లతో ఎంతో ఆత్మీయంగా ఉండేవారు, 2016 లో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ తో నేటి వరకు ఆయన తో సన్నిహితంగా ఉంటూ పార్టీ కోసం కష్టపడుతూ వస్తున్నారు. ఆయన సేవలకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ టిడిపి జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు అప్పగించారు. విధేయతకు సొసైటీ చైర్మన్ గా పట్టం..., తెలుగు దేశం పార్టీ విధేయుడు గా ఉన్న పాదార్తి కోటేశ్వరరెడ్డి నీ సిద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్‌గా ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియ మించారు. దీంతో పాదార్తి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాదార్తి మాట్లాడుతూ సిద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) పరిధిలోనీ రైతులకు అండగా నిలిచి వారి ఉన్నతికి కృషి చేస్తాను అని తెలిపారు. నా తుది శ్వాస వరకు టీడీపీ లోనే ఉంటాను అని తెలిపారు.

**అమ్మవారికి సారిచ్చేందుకు పోటెత్తిన ఆడపడుచులు**
**12 వందలకేజీల వరకూ వివిధరకాల స్వీట్లు**
**వచ్చిన సారె అంతా ఆటోల ద్వారా గ్రామంలో ఇంటింటికి పంపిణీ**
**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం**

## కుయ్యేరు గ్రామ దేవత మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడం సారె సమర్పణ

కాజులూరు, జూలై 17( శ్రీచక్ర) కుయ్యేరు గ్రామ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడమాసం పురస్కరించుకుని గ్రామంలో అమ్మవారికి ఆడపడుచులు సారె ఇచ్చేందుకు పోటీపడ్డారు. ఈమేరకు గురువారం కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో ఈ కార్యక్రమం వందలాది మంది భక్తుల నడుమ అత్యంత వేడుకగా కార్యక్రమం కొనసాగింది . గ్రామంలో పెద్దలు, పిల్లలు, మహిళలు కావిళ్ళతో చలిమిడి,పలురకాల పిండి వంటలతో పాటు , వివిధరకాల స్వీట్లు అమ్మవారికి సాంప్రదాయ దుస్తులతో భక్తిశ్రద్ధలతో మహిళామూర్తులు సమర్పించారు. కుయ్యేరు గ్రామంలో ఏర్పాటు చేసుకున్న ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి తల్లితో పాటు ఇరువైపులు గల, తాళ్లమ్మ, గొడ్లమ్మ తల్లుల నిలయమైన ఆలయంలో ఆషాఢ మాసం సారె సమర్పించే కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. తొలుత గ్రామంలో అంగర గుడి వద్ద గల పెద్దవీధి రామాలయం సెంటర్ నుండి భారీఎత్తున ఆడపడుచులు వివిధ రకాలైన సారె తీసుకుని శోభాయాత్రగా బయలుదేరి గ్రామం అంతా తిరిగి చివరగా యానం- ద్రాక్షారామం ప్రధాన





రహదారికి చేరుకుని సమీపంలో గల మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి పసుపు నీళ్ల అభిషేకం, పసుపు కుంకుమ పూజ లో నిర్వహించే పలు రకాల పుష్పాలుతో అమ్మవారిని పూజించారు. అలాగే ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం ఎక్కడో చేరుకున్న వందలాది మహిళా మూర్తులు లలితా సహస్ర ప్రారాయణం తోపాటు , అమ్మవార్లకు ప్రీతి పాత్రమైన , వివిధ రకాల భక్తి గీతాలతో ఆలయం మార్మోగింది. దీంతో గ్రామానికి చెందిన పలువురు ఆడపడుచులు వివిధ గ్రామాల నుండి బుధవారం సాయంత్రానికి గ్రామం చేరుకుని గురువారం అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో తొలిసారిగా చేసినా అనూహ్యంగా భక్తులందరూ తరలిరావడం అందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారి సమర్పించడం ఆనందదాయకంగా ఉందని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే వెయ్యి నుండి 1200 కేజీల వరకు వివిధ రకాల స్వీట్లు తో పాటు 500 కేజీలు సలివిడి వడపప్పు భారీ ఎత్తున రావడంతో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు గ్రామంలో మహిళ మూర్తులు ఆటోల ద్వారా ఇంటింటికి అమ్మవారి సారెను పంపిణీ చేశారు. అలాగే ఇక్కడికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ ,పానకం ,పులిహోర ,వంటి పలురకాల ప్రసాదాలను వితరణ చేశారు. ఇదిఇలాఉండగా అమ్మవారికి పుట్టింటి,అత్తింటి వారు, వేరువేరుగా ఆషాడం సారి సమర్పించడం జరిగింది. అలాగే గ్రామంలో పలు కుటుంబాలు అమ్మవారికి ఈ సారెను స్వచ్ఛందంగా తీసుకువచ్చి సమర్పించుకున్నారు. ఈ మహోన్నతమైన కార్యక్రమంతో అమ్మ అనుగ్రహం గ్రామంలో పాడి పంటలు ,పశుపక్షాదులు ఆయురారోగ్యాలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉంటారని అందరూ ఆయురారోగ్యంగా వర్ధిల్లాలని గ్రామాన్ని అన్నివిధాలాగా ఇలవేల్పు అయిన మహాలక్ష్మి అమ్మ కాపాడుతుందని, ఇక్కడికి చేరుకున్న వందలాదిమంది గ్రామస్తుల్లో పలువురు తమ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి గ్రామస్థులు తోపాటు, వారి బందువులు సైతం వివిధ ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు..

# బొత్స కుటుంబంలో చీలిక..

విజయనగరం, జూలై 17, బొత్స కుటుంబంలో చీలిక వచ్చిందా? ఆధిపత్య పోరు ప్రారంభం అయ్యిందా? వచ్చే ఎన్నికల్లో తలో దారిన వెళ్ళనున్నారా? విజయనగరం పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఆ కుటుంబానికి చెందిన ఓ నేత రాజకీయ చిరకాల ప్రత్యర్థిని ప్రశంసించడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల గోవా గవర్నర్గా సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన నియామకంతో టిడిపి కూటమి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. సీనియారిటీతోపాటు సిన్సియారిటీకి సరైన గౌరవం దక్కిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అశోక్ గజపతిరాజుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అనూహ్యంగా తన చిరకాల ప్రత్యర్థి అయిన బొత్స కుటుంబం నుంచి ఓ మాజీ ఎమ్మెల్యే అశోక్ గజపతి రాజుకు అభినందనలు తెలపడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుందివిజయనగరం జిల్లాలో) బొత్స కుటుంబానిది ఒక హవా. కాంగ్రెస్ హయాంలో పెనుమత్స సాంబశివరాజు ఒక వెలుగు వెలిగారు. ఆయన శిష్యరికంలో పనిచేశారు బొత్స. కానీ తనకున్న సామాజిక, కుటుంబ బలంతో ఒక రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారు. ఉత్తరాంధ్రలో తనకంటూ ఒక మార్క్ చూపించారు. విజయనగరం జిల్లాలో అశోక్ గజపతిరాజుకు ధీటుగా రాజకీయాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు మొన్నటి వైసిపి ప్రభుత్వం లో ఒక వెలుగు వెలిగారు. తాను చీపురుపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ మంత్రి పదవి చేపట్టేవారు. సోదరుడు అప్పల నరసయ్య గజపతినగరం నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. మరో సమీప బంధువు బడ్డు కొండ అప్పలనాయుడు నెల్లిమర్ల శాసనసభ్యుడిగా ఉండేవారు. స్వయానా మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ చైర్మన్గా ఇప్పటికీ కొనసాగుతున్నారు. అయితే మొన్నటి ఎన్నికల్లో బొత్స తో పాటు ఆయన కుటుంబ సభ్యులంతా ఓడిపోయారు. ప్రస్తుతం బొత్స విశాఖ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్నారు. పైగా శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు.విజయనగరం జిల్లాలో పూసపాటి అశోక్ గజపతి రాజుతో బొత్స కుటుంబానికి దశాబ్దాలుగా వైరం నడుస్తోంది. అయితే ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు అశోక్ గజపతిరాజు. ఈ క్రమంలో అశోక్ ను గోవా గవర్నర్ గా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పుడు అశోక్ గజపతి రాజును నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆకాశానికి ఎత్తేశారు. రాజకీయాలకే వన్నెతెచ్చిన నాయకుడు అశోక్ గజపతి రాజు అని కొనియాడారు. అటువంటి నేత జిల్లా వాసి కావడం గర్వకారణంగా చెప్పుకొచ్చారు. అయితే బొత్స కుటుంబ వ్యక్తి ఇప్పుడు రాజకీయ ప్రత్యర్థిని ప్రశంసించడం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. గత కొద్దిరోజులుగా బడ్డు కొండ అప్పలనాయుడుకు బొత్స కుటుంబంతో విభేదాలు ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అప్పలనాయుడు అశోక్ గజపతి రాజును ప్రశంసించడం చర్చకు దారితీస్తోంది. రకరకాల రచ్చకు కారణం అవుతోంది.నెల్లిమర్ల ఇన్చార్జిగా బడ్డుకొండ అప్పలనాయుడు ను తప్పిస్తారని ప్రచారం నడుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఆయన టిడిపిలో చేరుతారని కూడా టాక్ నడిచింది. నెల్లిమర్ల నియోజకవర్గంలో బొత్స సోదరుడు వేలు పెట్టడం వెనుక పెద్ద స్కెచ్ ఉందన్నది అప్పలనాయుడు లో ఉన్న అనుమానం. అయితే అప్పలనాయుడు జిల్లా పరిషత్ చైర్మన్, బొత్స మేనల్లుడు అయిన మజ్జి శ్రీనివాసరావుకు స్వయాన బావ. అయితే ఇటీవల కుటుంబంలో తలెత్తిన విభేదాలతో బడ్డుకొండ తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు ప్రచారం జరిగింది. అందుకే బొత్స ప్రత్యర్థిని ఆకాశానికి ఎత్తినట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# జగన్ ఆ ప్రస్తావన తేకపోవడానికి కారణం ఏమై ఉంటుంది చెప్మా?

విజయవాడ, జూలై 17, వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు రెండు గంటల పాటు మీడియా సమావేశం పెట్టారు. అందులో అన్ని అంశాలను ప్రస్తావించారు. అన్నివర్గాల ప్రజలకు తాము అండగా ఉంటున్నామని చెప్పారు. కానీ ఒక్క విషయంలో మాత్రం ఆయన స్పందించలేదు. అదే ఇప్పుడు రాజకీయంగానూ, రాజధాని అమరావతిలోనూ హాట్ టాపిక్ గా మారింది. జగన్ మైండ్ సెట్ మారినట్లుందని సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అనేక అంశాలను ప్రస్తావించిన జగన్ రాజధాని రైతుల విషయాన్ని మాత్రం పూర్తిగా పక్కన పెట్టేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరో ఇరవై వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ ద్వారా భూ సమీకరణకు నిర్ణయించిన నేపథ్యంలో జగన్ ఆ ప్రస్తావన లేకుండా సమావేశాన్ని ముగించారు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలను ప్రస్తావించారు. కరేడు లో భూ సేకరణపై కూడా జగన్ మండిపడ్డారు. మూడు పంటలు పండే భూమిని ఎలా సేకరిస్తున్నారని ప్రశ్నించారు. కరేడు రైతులు తనను కలిశారని, వారికి అండగా వైసీపీ నిలబడుతుందని మీడియా సమావేశంలో చెప్పారు. కానీ రాజధాని రైతులు రెండో విడత భూ సమీకరణకు అంగీకరించకపోయినా వారి గురించి మాట్లాడకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాజధాని రైతుల పై ఆగ్రహంతోనే జగన్ వారికి మద్దతుగా మాట్లాడలేదా? లేక జగన్ తన మైండ్ సెట్ ను మార్చుకున్నారా? అన్న చర్చ జరుగుతుంది. అనేక సమస్యలపై పోరాటానికి సిద్ధమని ప్రకటించిన జగన్ రాజధాని భూముల ప్రస్తావన మాత్రం తేలేదు. గతంలో అసెంబ్లీ సమావేశంలోనే రాజధాని నిర్మాణానికి ముప్ఫయి వేల ఎకరాల భూములు అవసరమా? అని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు మరో ఇరవై వేల ఎకరాలు సమీకరించడానికి ప్రభుత్వం సిద్ధమయినా ఎందుకు ప్రశ్నించలేదన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తానే అంతకు ముందు అవసరమైతే మరిన్ని భూములు సేకరించాలని తాను అన్నమాటలు జగన్ కు గుర్తుకు వచ్చి ఉండవచ్చని కొందరు నెట్టింట నిలదీస్తున్నారు. అయితే ప్రభుత్వం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ద్వారా భూ సమీకరణ విషయంలో కొంత వెనక్కు తగ్గినట్లు ప్రచారం జరుగుతున్నా అది తాత్కాలికమేనని, ఖచ్చితంగా భూ సమీకరణ మరో ముప్ఫయి వేల ఎకరాలను సేకరిస్తామని అధికారులు చెబుతున్నారు. . గత ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ మూడు రాజధానుల అంశంతో జనం ముందుకు వెళ్లి బోల్తాపడ్డారు. మూడు రాజధానుల ప్రతిపాదనను మూడు ప్రాంతాల్లో జనం అంగీకరించలేదని 2024 ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయి. దీంతో గత కొన్నాళ్ల నుంచి మూడు రాజధానుల అంశం జగన్ నోటి వెంట నుంచి రావడం లేదు. పైగా ఇటీవల ఆయన గుంటూరు – విజయవాడను కలుపుతూ రాజధాని నిర్మాణం చేపడితే బాగుండేదని కూడా అభిప్రాయపడ్డారంటే ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లే కనపడుతుందంటున్నారు. అందుకే జగన్ రాజధాని అమరావతి విషయంలో జరిగే విషయాలను కొంతకాలం పరిశీలించిన తర్వాత మాత్రమే రెస్పాండ్ కావాలని భావిస్తున్నట్లుంది. అందుకే రెండు గంటల పాటు జరిగిన మీడియా సమావేశంలో రాజధాని అమరావతి పేరు కూడా తేకుండా జగన్ జాగ్రత్త పడ్డారంటున్నారు.వడ్డీతో చెల్లిస్తాంచంద్రబాబు నాయుడుకు, అధికారులకు వైసీపీ అధినేత వార్నింగ్ ఇచ్చారు. వచ్చేది తమ ప్రభుత్వమేనని, వస్తే వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. జగన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం బెదిరింపులకు ఎవరూ భయపడే వారు లేరన్నారు. కేసులకు భయపడి ప్రశ్నించడం మానుకుంటామంటే అది మీ అవివేకమే అవుతుందని అన్నారు ఎన్ని కేసులు పెడితే అంత ఖచ్చితంగా ఇంకా పెద్ద గొంతుకతో ప్రశ్నిస్తూనే ఉంటామని జగన్ అన్నారు. ఇప్పుడు వేధించిన అధికారులను ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుంటామని, వారు ఎక్కడ ఉన్నా పట్టి తీసుకు వచ్చి చట్టప్రకారం శిక్షించడం ఖాయమని జగన్ అన్నారు. ఈసారివచ్చేది తమ ప్రభుత్వమేనన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకుని, న్యాయపరంగా వ్యవహరించాలని జగన్ అన్నారు. దెబ్బతిన్న వాళ్లు రేపు తన మాట వినరని, అప్పుడు పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని, అది మీ ఊహకే వదిలేస్తున్నానని అన్నారు

# అమరావతికి మైక్రోసాఫ్ట్...

విజయవాడ, జూలై 17, ఏపీకి గుడ్ న్యూస్. మరో దిగ్గజ పరిశ్రమ ఏపీకి రానుంది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థ మైక్రోసాఫ్ట్ అమరావతి క్వాంటం వ్యాలీకి వస్తోంది. ఈ మేరకు ఆ సంస్థ పసరత్తు ప్రారంభించింది. క్వాంటం కంప్యూటర్ తీసుకురానుంది. ఇందుకు సంబంధించి అధికారులతో చర్చలు కూడా జరిగాయి. త్వరలో ఏపీ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్ మధ్య ఎంవోయూ కుదరనుంది. ఇప్పటికే ఐబీఎం 156 క్యూబిట్ల సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఐబీఎం బాటలోనే మైక్రోసాఫ్ట్ నడవనుంది. ఐబీఎం సంస్థ క్వాంటం కంప్యూటర్ కు భిన్నంగా మైక్రోసాఫ్ట్ మరో క్వాంటం కంప్యూటర్ ఉండనుంది.సాంకేతికంగా అత్యున్నతంగా క్వాంటం కంప్యూటర్లుసేవలందించునున్నాయి. వీటిలో సూపర్ కండక్టింగ్, ట్రాప్డ అయాన్, పోటానిక్, టోపో లాజికల్, న్యూట్రల్ ఆటమ్ లు ఉన్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీలో మైక్రోసాఫ్ట్ కొత్త భవనం కట్టనుంది. ఇది నాలుగు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. అయితే ఈ భవనం మైక్రోసాఫ్ట్ కడుతుందా? ప్రభుత్వం కట్టి ఇస్తుందా అన్నది తెలియడం లేదు. ఎంవోయూ సమయంలో దీనిపై స్పష్టత రానుంది.వాస్తవానికి అమెరికాలోని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయంలో 50 క్యూ బిట్స్ సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేసింది. అయితే క్వాంటం టెక్నాలజీ పై ఏపీ ప్రభుత్వం మొగ్గు చూపుతున్న నేపథ్యంలో అమరావతిలో పరిశోధనా కేంద్రం కోసం ఎంచుకుంది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ హైదరాబాదులో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీలో 90 లక్షల చదరపు అడుగుల సదుపాయాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 40 చదరపు అడుగులు ఐబీఎం కోసం, ఐటీ హార్డ్వేర్ తయారీ కంపెనీల కోసం ఒక భవనాన్ని నిర్మించాలని నిర్ణయించింది. అయితే ఇప్పుడు మైక్రోసాఫ్ట్ వస్తుండడంతో ప్రపంచ దిగ్గజ సంస్థల చూపు అమరావతి పై పడే అవకాశం ఉంది.ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ అమెజాన్, అయాన్ క్యు వంటి సంస్థలు క్వాంటం కంప్యూటింగ్ రంగంలో అనేక సాంకేతికలపై పరిశోధనలు చేస్తున్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీకి సంబంధించి అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలన్నది చంద్రబాబు టార్గెట్. తద్వారా ప్రపంచంలో క్వాంటం ద్వారా రాణించాలనుకుంటున్న దిగ్గజ సంస్థలను తన వైపు తిప్పుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యం. మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ సంస్థ అమరావతికి వస్తే మాత్రం.. ఒక విధంగా చెప్పాలంటే అనుకూల వాతావరణం ఏర్పాటు అవుతుంది. స్వల్ప కాలంలోనే అమరావతి క్వాంటం వ్యాలీ అంతర్జాతీయ స్థాయికి ఎక్కడం ఖాయం.

# సింగరాయకొండలో కనిపించని పెద్ద భవనాలు




ఒంగోలు, జూలై 17, భారీగా సంపాదించినా..కోట్ల ఆస్తులున్నా..ఎంత గొప్పోళ్లైనా..ఎవ్వరైనా భగవంతుడి ముందు తగ్గాల్సిందే. భక్తులకు ఈ విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు..కానీ ఏకంగా ఓ ఊరు ఊరంతా తగ్గుతూనే వస్తున్నారు. తరతరాలుగా ఇదే సంప్రదాయం పాటిస్తున్నారు. దేవుడిపై ఉన్న భయమో–భక్తో కానీ పూర్వకాలం నుంచి పెద్దలు అనుసరిస్తున్న కట్టుబాటుని దాటే సహసం ఎవరూ చేయడం లేదు. ఊరి పేరు పాత సింగరాయకొండ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ కి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఊర్లో నివాసం ఉండేవారంతా బాగా స్థిరపడినవారే..అంటే ఆర్థికంగా ఓ అడుగుపైన ఉన్నవారే. కానీ ఈ ఉర్లో ఎక్కడా బహుళ అంతస్తుల భవనాలు కనిపించవు. అంతెందుకు..కనీసం ఇంటికి సెకెండ్ ఫ్లోర్ వేయరు. ఎన్ని కోట్లు మూలుగుతున్నా, ఎంత సంపాదించినా తరతరాలుగా ఇదే కట్టుబాటును అనుసరిస్తున్నారు. పాత సింగరాయకొండలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉంది. ఈ స్వామివారంటే స్థానికులకు ఎంతో భక్తి. ఎంత అంటే..ఈ ఊర్లో ఉండే ఒక్క నివాసం కూడా స్వామివారి ఆలయాన్ని మించిన ఎత్తులో ఉండకూడదు. తరతరాలుగా ఇదే నియమం పాటిస్తున్నారు. ఒకప్పుడు పూరిపాకలు ఉండేవి, ఆ తర్వాత అవి పెంకుటిల్లుగా మారాయి..ఆ తర్వాత డాబాలొచ్చాయి..అంతే..అక్కడితోనే ఆగిపోయారు. మరో ఫ్లోర్ అదనంగా వేసే సాహసం మాత్రం చేయలేదు. స్వామివారి ఆలయం కన్నా ఏ ఇల్లు కూడా ఎత్తుగా కనిపించకూడదు అనే నియమానికి కట్టుబడి ఉండిపోయారు. ఒకప్పుడు అక్కడో గ్రామం ఉందని దూరంనుంచి వచ్చేవారికి తెలిపే సిగ్నల్ ఆలయం. ఆలయం ధ్వజస్తంభం, గోపురం చూసి ఇక్కడో గుడి ఉందంటే నివాసాలున్నాయని అర్థం చేసుకునేవారు బాటసారులు. పైగా ఎక్కడైనా ఆలయం ఉందంటే..ఆ చుట్టుపక్కల నివాసయోగ్యమైన స్థలంగా భావించేవారు. పండుగలు, వేడుకలు, ఒక్కోసారి పంచాయితీలు కూడా ఆలయం వేదికగానే నడిచేవి. ఇప్పటికీ పాతసింగరాయకొండలో ఇదే పద్ధతి నడుస్తోంది. ఇల్లు ఉన్నవాళ్లు మరో ఇల్లు కట్టుకుంటారు కానీ మరో ఫ్లోర్ మాత్రం వేయరు.తాతముత్తాతల నుంచి ఇదే సంప్రదాయం అనుసరిస్తున్నారు. అందుకే వాళ్లని ఫాలో అయిపోతున్నాం అంటారు స్థానికులు ఇక్కడ మొత్తం 1500 పైగా నివాసాలున్నాయి. రోడ్ దాటిన తర్వాత మరికొన్ని నివాసాలున్నాయి. వాస్తవానికి ఇది సింగరాయకొండ...కానీ ఊరి పరిధి పెరిగిన తర్వాత కొత్త సింగరాయకొండ అనడం మొదలుపెట్టారు. దీంతో ఈ ప్రదేశం పాతసింగరాయకొండగా స్థిరపడింది. ఇళ్ల సంఖ్య పెరుగుతోంది కానీ పైన మరో ఫ్లోర్ మాత్రం వేయరు అని పంచాయతీ ఆఫీసులో పనిచేసే సోము చెప్పారు. డబ్బుల్లేకకాదు.. కానీ స్వామిని మించి ఉండకూడదు అనే నియమం.ఎవరైనా ఆలయ నిర్మాణాన్ని దాటి కడితే ఆ భవనం కూలిపోతుందని అక్కడే పుట్టి అక్కడే పెరిగిన ఓ పెద్దావిడ చెప్పారు . వాస్తవానికి మూడు అంతస్తులు నిర్మించినా కొండంత ఎత్తురాదు కానీ పూర్వకాలం నుంచి ఉండిపోయిన నమ్మకం అది. భక్తో, భయమో కానీ ఈ ఊర్లో ఈ సెంటిమెంట్ బలపడిపోయిందంటారు అక్కడున్న పురోహితులు. దక్షిణ సింహాచలంగా పిలిచే ఆ ఆలయాన్ని పల్లవులు కట్టించారు...విజయనగరం చక్రర్తులు అభివృద్ధి చేశారని అక్కడున్న శాసనాల్లో ఉంది. భక్తులకు ఈ విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు..కానీ ఏకంగా ఓ ఊరు ఊరంతా తగ్గుతూనే వస్తున్నారు. తరతరాలుగా ఇదే సంప్రదాయం పాటిస్తున్నారు. దేవుడిపై ఉన్న భయమో–భక్తో కానీ పూర్వకాలం నుంచి పెద్దలు అనుసరిస్తున్న కట్టుబాటుని దాటే సహసం ఎవరూ చేయడం లేదు. ఊరి పేరు పాత సింగరాయకొండ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ కి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఊర్లో నివాసం ఉండేవారంతా బాగా స్థిరపడినవారే..అంటే ఆర్థికంగా ఓ అడుగుపైన ఉన్నవారే. కానీ ఈ ఉర్లో ఎక్కడా బహుళ అంతస్తుల భవనాలు కనిపించవు. అంతెందుకు..కనీసం ఇంటికి సెకెండ్ ఫ్లోర్ వేయరు. ఎన్ని కోట్లు మూలుగుతున్నా, ఎంత సంపాదించినా తరతరాలుగా ఇదే కట్టుబాటును అనుసరిస్తున్నారు. ఒకప్పుడు అక్కడో గ్రామం ఉందని దూరంనుంచి వచ్చేవారికి తెలిపే సిగ్నల్ ఆలయం. ఆలయం ధ్వజస్తంభం, గోపురం చూసి ఇక్కడో గుడి ఉందంటే నివాసాలున్నాయని అర్థం చేసుకునేవారు బాటసారులు. పైగా ఎక్కడైనా ఆలయం ఉందంటే..ఆ చుట్టుపక్కల నివాసయోగ్యమైన స్థలంగా భావించేవారు. పండుగలు, వేడుకలు, ఒక్కోసారి పంచాయితీలు కూడా ఆలయం వేదికగానే నడిచేవి. ఇప్పటికీ పాతసింగరాయకొండలో ఇదే పద్ధతి నడుస్తోంది. ఇల్లు ఉన్నవాళ్లు మరో ఇల్లు కట్టుకుంటారు కానీ మరో ఫ్లోర్ మాత్రం వేయరు.తాతముత్తాతల నుంచి ఇదే సంప్రదాయం అనుసరిస్తున్నారు. అందుకే వాళ్లని ఫాలో అయిపోతున్నాం అంటారు స్థానికులు పల్లవుల కాలం నుంచి ప్రాముఖ్యత కలిగిన ఈ ఆలయాన్ని విజయనగర రాజులు కూడా సందర్శించారు..దానాలు చేశారని ఇక్కడ శాసనాల్లో ఉంది. ఇక్కడ మొత్తం 1500 పైగా నివాసాలున్నాయి. రోడ్ దాటిన తర్వాత మరికొన్ని నివాసాలున్నాయి. వాస్తవానికి ఇది సింగరాయకొండ...కానీ ఊరి పరిధి పెరిగిన తర్వాత కొత్త సింగరాయకొండ అనడం మొదలుపెట్టారు. దీంతో ఈ ప్రదేశం పాతసింగరాయకొండగా స్థిరపడింది. సంఖ్య పెరుగుతోంది కానీ పైన మరో ఫ్లోర్ మాత్రం వేయరు అని పంచాయతీ ఆఫీసులో పనిచేసే సోము చెప్పారు. మొత్తానికి భక్తో–భయమో పాత సింగరాయకొండవాసులు అనుసరిస్తున్న ఈ నియమం ఇప్పటికి అయితే కొనసాగుతోంది..మరి భవిష్యత్ తరాలు కూడా అనుసరిస్తారా?...

# ఇంకా ఉందంటున్న నారాయణ

గుంటూరు, జూలై 17, అమరావతి రెండో దశ భూసమీకరణపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రెండో దశలో సుమారుగా 34 వేల ఎకరాల భూమిని సమీకరించాలని ప్రభుత్వం భావించింది. 13 గ్రామాల పరిధిలో ఈ భూములను సమీకరించాలని ప్రతిపాదించారు. ఇందుకోసం పలు గ్రామాలలో గ్రామసభలు కూడా నిర్వహించారు. అయితే అమరావతి రెండో దశ భూసమీకరణ ఆగిందంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వార్తలపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు.రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని ఏపీ ప్రభుత్వం చెప్తోంది. మూడేళ్లలోగా అమరావతిలో తొలి దశ నిర్మాణాలను పూర్తి చేయాలనే పట్టుదలతో ఉంది. ఇక అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో.. అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు, స్పోర్ట్స్ సిటీ, అమరావతి క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. రాజధాని అమరావతి కోసం తొలి దశలో 33 వేల ఎకరాలు సమీకరించగా.. రాజధాని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రెండో విడతలో మరో 34 వేల ఎకరాలు సమీకరించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అయితే రెండో విడత భూసమీకరణకు రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని.. అమరావతి రెండో దశ భూసమీకరణ ఆగిపోయిందంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.ఈ పరిణామాల నేపథ్యంలో అమరావతి రెండో దశ భూసమీకరణపై మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ క్లారిటీ ఇచ్చారు.

# చంద్రబాబు సొంత ఇలాకాలోనే ఇబ్బందులా

అమరావతి, జూలై 17, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఇప్పుడు అమరావతి రైతుల్లోనే అసంతృప్తి పెరుగుతుంది. ఇచ్చిన భూములను డెవలెప్ చేయకుండా ఇంకా భూములు కావాలంటూ సమీకరణకు సిద్ధమవుతుండటాన్ని తప్పుపడుతున్నారు. నిజానికి చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు ధర్నాకు దిగాలని నిర్ణయించినా, అది నారా లోకేశ్ జోక్యంతో విరమించుకున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. అంటే రైతులు మరో విడత భూ సమీకరణకు వ్యతిరేకంగా ఉన్నారని స్పష్టంగా అర్థమవుతుంది. ముందు తీసుకున్న భూములను అభివృద్ధి చేసిన తర్వాత మిగిలిన భూములను అవసరమైతే సేకరించడంలో తప్పులేదని, అదే సమయంలో ఒక్కటీ పూర్తి చేయకుండా, రైతులకు మేలుచేయకుండా మరోసారి భూ సమీకరణ చేయడాన్ని అమరావతి రైతులే ప్రశ్నిస్తున్నారంటే చంద్రబాబుకు ఊహించని షాక్ అని చెప్పక తప్పదు. ఇందుకు ఉదాహరణలతో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పుపడుతూ సెటైర్లుపడుతున్నాయి. ఒక మెకానిక్ వద్దకు మోటారుబైక్ ను తీసుకెళి రిపేర్ చేయమంటే... దానిని బాగు చేసేలోపు మరొక బైక్ రాగానే దానికి మరమ్మతులుచేయడానికి వెళ్లినట్లుగా ఉందని సెటైర్లు వేస్తున్నారు. అంటే ముందు ఇచ్చిన బైక్ రిపేర్ కాదు. తర్వాత ఇచ్చిన బైకుకు కూడా మోక్షం కలగదు అంటూ ఎద్దేవా చేస్తున్నారు. చంద్రబాబు మరో విడత భూ సమీకరణ కూడా ఇలాగే ఉందని అంటున్నారు. అమరావతి భూ సమీకరణకు సీఆర్డీఏ సమావేశంలో అమోదించారు. దాదాపు రెండో విడత ఇరవై వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఇందుకు అధికారులతో పాటు ఎమ్మెల్యేలు కూడా రంగంలోకి దిగి రైతులను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తీరుపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుంది.. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి పరిశ్రమల ఏర్పాటు కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం కొంతకాలం వెయిట్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. దాదాపు 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్డిఏ అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ ప్రక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ ప్రక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపినా, ఈలోపు వారందరూ గత పూలింగు ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేసిన తర్వాత భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో నోటిఫికేషన్ ను నిలిపేశారు.గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై రాజధాని రైతులు అసంతృప్తిగా ఉన్నారు. తమకు డెవలెప్ చేసిన ప్లాట్లు ఇస్తే వాటిని విక్రయించి తమ పిల్లల పెళ్లిళ్లు జరపుకుంటామని, పదేళ్లవుతున్నా ఇంకా అక్కడ ఎలాంటి అభివృద్ధి లేదని రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.కానీ రైతులకు త్వరలోనే అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నా వారికి నమ్మకం కలగడం లేదు. ప్రతి పనికీ డెడ్ లైన్ పెట్టే చంద్రబాబు నాయుడు తమకు ఇచ్చే ప్లాట్ల విషయంలో మాత్రం డెడ్ లైన్ ఎందుకు పెట్టడం లేదని రైతులు నిలదీసేపరిస్థితికి వచ్చింది. రైతులకు ఇవ్వాల్సిన కౌలును చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. మొత్తం మీద రెండో దశ భూసమీకరణ నిలిపేశారని అధికారులే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. త్వరలోనే పూలింగ్ కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల తర్వాతనే ప్రక్రియ మొదలవుతుందని చెబుతున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఫేవరేట్ జట్టును ప్రకటించిన ఆకాశ్ చోప్రా.. గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీకి దక్కని చోటు..!


భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా తన బెస్ట్ భారత జట్టును ప్రకటించారు. టీమిండియా దిగ్గజ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీలకు సైతం చోటు కల్పించలేదు. మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్‌ను సైతం పక్కనబెట్టి రవిచంద్రన్ అశ్విన్‌కు తుది జట్టులో చోటిచ్చాడు. ఆకాశ్ చోప్రా బెస్ట్ ప్లేయింగ్ 11 విషయానికి వస్తే.. కెప్టెన్‌గా విరాట్ కోహ్లీని ఎంపిక చేశాడు. కోహ్లీ సైతం టీమిండియా విజయవంతమైన కెప్టెన్‌లలో ఒకడు. అతని కెప్టెన్సీలో టీమిండియా 68 టెస్టుల్లో 40 గెలిచి, 17 మ్యాచుల్లో ఓడిపోయింది. మరో 11 టెస్టులు డ్రాగా ముగిశాయి. సునీల్ గవాస్కర్, వీరేంద్ర సెహ్వాగ్‌లకు ఓపెనింగ్ జోడీగా, మూడోస్థానానికి రాహుల్ ద్రవిడ్, నాలుగో నెంబర్‌లో సచిన్ టెండూల్కర్‌ను ఎంపిక చేశాడు.ఐదోస్థానంలో కెప్టెన్ విరాట్‌ను, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, ఆల్‌రౌండర్లుగా కపిల్ దేవ్, అశ్విన్‌ను తీసుకోగా.. దిగ్గజ మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లేతో పాటు ఫాస్ట్ బౌలర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, జహీర్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. ఆకాశ్ చోప్రా జట్టులో ఆరుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు ఆల్ రౌండర్లు, ఓ స్పిన్నర్, ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఈ జట్టులో ఉన్న సెహ్వాగ్, సచిన్ సైతం బౌలింగ్ చేయగలరు. ప్రస్తుతం భారత జట్టులో ఆడుతున్న బుమ్రా, రిషబ్ పంత్‌కు మాత్రమే ఆకాశ్ చోప్రా చోటిచ్చాడు. ఇదిలా ఉండగా.. విరాట్, రోహిత్ శర్మ ఇద్దరు టెస్టులకు రిటైర్మెంట్ తర్వాత భారత జట్టు తొలిసారిగా ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 2-1 తేడాతో వెనుకబడింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు ఈ నెల 23 నుంచి ఇంగ్లండ్‌తో మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టు ఆడనున్నది.






## తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణం.. కర్ణాటక ప్రభుత్వం సంచలన నివేదిక

ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్రగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణమని పేర్కొంది. విజయోత్సవ పరేడ్ విషయంలో ఆర్సీబీ యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరించిందని ఆరోపించింది. పోలీసులను సంప్రదించకుండా పెద్ద ఎత్తున అభిమానులను ఈవెంట్‌కు ఆహ్వానించినట్లు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టులో నివేదిక సమర్పించింది. అయితే, ఈ రిపోర్ట్‌ను గోప్యంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. ఈ నివేదిక గోప్యతకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం సమర్పించిన రిపోర్ట్‌ను కోర్టు ఆదేశాల మేరకు బహిరంగంగా విడుదల చేశారు.విజయోత్సవ పరేడ్ కోసం ఆర్సీబీ యాజమాన్యం కేవలం సమాచారం మాత్రమే ఇచ్చిందని ప్రభుత్వం పేర్కొంది. నిబంధనల ప్రకారం ఈవెంట్‌కు ఎలాంటి అనుమతులూ కోరలేదని తెలిపింది. ఐపీఎల్‌లో విజయం అనంతరం ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పోస్టు పెట్టినట్లు తెలిపింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ వేడుకకు ఉచిత ప్రవేశమని ప్రకటించింది. దీంతో స్టేడియం సామర్థ్యానికి మించి 3 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇలాంటి ఈవెంట్‌ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. నిర్వాహకులు సరైన ప్రణాళికలు లేకపోవడం, సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందించడంలో విఫలం కావడం వల్లే తొక్కిసలాట జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది.




## అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వెస్టిండిస్ విధ్వంసకర బ్యాట్స్‌మెన్ అండ్రి రస్సెల్..!




వెస్టిండిస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వెస్టిండీస్‌తో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లు చివరి మ్యాచులు కానున్నాయి. 37 ఏళ్ల రస్సెల్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం జట్టులో చోటు దక్కించుకున్నాడు. జమైకాలోని సబీనా పార్క్‌లోని హోంగ్రౌండ్‌లో జరిగే తొలి రెండు మ్యాచులు ఆడి ఇంటర్నేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకనున్నాడు. విండీస్ క్రికెట్ రిటైర్మెంట్‌ను ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'దాని అర్థాన్ని పదాలు వివరించలేవు. వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో గర్వించదగ్గ విజయాలలో ఒకటి.నేను చిన్నప్పుడు ఈ స్థాయికి చేరుకుంటానని ఊహించలేదు. కానీ , మీరు క్రీడను ఎంత ఎక్కువగా ఆడటం, ప్రేమించడం ప్రారంభిస్తే మీరు ఏమి సాధించగలరో మీరు గ్రహిస్తారు. ఇది నన్ను మెరుగ్గా మారడానికి ప్రేరేపించింది ఎందుకంటే నేను మెరూన్ రంగులో ఒక ముద్ర వేయాలని, ఇతరులకు ప్రేరణగా మారాలని కోరుకున్నాను' అని రస్సేల్ పేర్కొన్నాడు. 'నేను వెస్టిండీస్ తరపున ఆడటం ఇష్టపడతాను. నా కుటుంబం, స్నేహితుల ముందు ఇంట్లో ఆడడం నాకు చాలా ఇష్టం. నా ప్రతిభను ప్రదర్శించడానికి, మరింత ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి అవకాశం లభిస్తుంది.కరేబియన్ నుంచి వచ్చే తదుపరి తరం క్రికెటర్లకు రోల్ మోడల్‌గా ఉంటూనే నా అంతర్జాతీయ కెరీర్‌ను ఉన్నతంగా ముగించాలనుకుంటున్నాను' అని పేర్కొన్నారు. రస్సెల్ 2019 నుంచి టీ20 స్పెషలిస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. వెస్టిండిస్ తరఫున 84 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 22.00 సగటు, 163.08 స్ట్రైక్ రేట్‌తో 1,078 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యుత్తమ స్కోరు 71 పరుగులు. 30.59 సగటుతో 61 వికెట్లు తీసుకోగా.. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 3/19. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఏడు నెలల ముందు రస్సెల్ రిటైర్మెంట్ ప్రకటించాడు.ఇటీవలి కాలంలో రిటైర్మెంట్ ప్రకటించిన రెండో వెస్టిండీస్ విధ్వంసకరమైన ఆటగాడు రస్సెల్. ఇంతకు ముందు నికోలస్ పూరన్ సైతం రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక రస్సెల్ వెస్టిండిస్ తరఫున ఒక టెస్టు మాత్రమే ఆడాడు. 56 వన్డే మ్యాచులు ఆడి 27.21 సగటుతో 1,034 పరుగులు చేశాడు. నాలుగు హాఫ్ సెంచరీలు ఉండగా.. 92 నాటౌట్ అత్యుత్తమ స్కోరు. వన్డేల్లో 31.84 సగటుతో 70 వికెట్లు పడగొట్టాడు. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 4/35. రస్సెల్ 2012, 2016లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లను గెలుచుకున్న వెస్టిండీస్ జట్టు సభ్యుల్లో ఒకడు.రస్సెల్ పలు టీ20 లీగ్‌లో కీలకపాత్ర పోషించాడు. 561 మ్యాచ్‌ల్లో 26.39 సగటుతో 9,316 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 33 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యుత్తమ స్కోర్ 121 నాటౌట్. బౌలర్‌గా 25.85 సగటుతో 485 వికెట్లు పడగొట్టాడు. ఉత్తమ గణాంకాలు 5/15. ఇటీవల యూఎస్ఏ లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ (ఒంఐఖ) తరఫున మేజర్ క్రికెట్ లీగ్ (ఓఒఅ)లో ఆడాడు. తొమ్మిది మ్యాచ్‌లు, ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 25.20 సగటుతో 126 పరుగులు చేశాడు. బెస్ట్ స్కోర్ 65 నాటౌట్. 32.90 సగటుతో 10 వికెట్లు కూల్చగా.. 3/30 అత్యుత్తమ గణాంకాలు. అయితే ఈ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. పట్టికలో అట్టడుగున నిలిచింది.

### రిటైర్ అవ్వాలని కోహ్లీ, రోహిత్‌కు చెప్పలేదు: బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్

టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మను టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కోరలేదని వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పష్టం చేశారు. బీసీసీఐ ఒత్తిడితోనే కోహ్లీ, రోహిత్ వీడ్కోలు పలకాడని జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వరుసగా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటనకు ముందే వారం రోజుల వ్యవధిలోనే ఈ దిగ్గజ ఆటగాళ్లు తప్పుకోవడం అనేక సందేహాలకు దారి తీసింది.రిటైర్మెంట్‌కు ముందు మైకేల్ క్లార్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ రోహిత్ ఇంగ్లండ్ పర్యటన గురించి మాట్లాడాడు. ఈ సిరీస్‌కు సన్నదమవుతున్నట్లు కూడా చెప్పాడు. కానీ అంతలోనే రిటైర్మెంట్ ప్రకటించడంతో బీసీసీఐ సూచనలతోనే రిటైర్మెంట్ ప్రకటించారనే అభిప్రాయం కలిగింది. ముఖ్యంగా గౌతమ్ గంభీర్ ఒత్తిడి చేసి మరి కోహ్లీ, రోహిత్ తప్పుకునేలా చేశాడని వార్తలు వచ్చాయి. తాజాగా మీడియాతో మాట్లాడిన రాజీవ్ శుక్లా.. ఈ వార్తలను కొట్టిపారేసారు. రిటైర్మెంట్ అనేది ఆటగాళ్ల వ్యక్తిగత నిర్ణయమని తెలిపారు.

## గిల్, పంత్ కాదు.. టీమిండియా తదుపరి సూపర్ స్టార్ అతనే: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్

టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌పై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఒవైస్ షా ప్రశంసల జల్లు కురిపించాడు. రాహుల్ టీమిండియా తదుపరి స్టార్‌గా ఎదుగుతాడని జోస్యం చెప్పాడు. విరాట్ కోహ్లీ తరహాలో జట్టులో కీలక బ్యాటర్‌గా మారుతాడని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో రాహుల్.. ఇప్పటికే రెండు శతకాలు నమోదు చేశాడు. ఇప్పటి వరకు ఇంగ్లండ్ గడ్డపై నాలుగు శతకాలు నమోదు చేసిన రాహుల్.. ఈ ఘనత సాధించిన నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు.దిలీప్ వెంగ్‌సర్కార్, సచిన్ టెండూల్కర్‌లు ఇంగ్లండ్ గడ్డపై చేసిన 4 శతకాల రికార్డును సమం చేశాడు. రాహుల్ ద్రవిడ్ 6 శతకాలతో రాహుల్ కంటే ముందున్నాడు. ఈ సిరీస్‌లో భారత్ తరఫున శుభ్‌మన్ గిల్ 607 పరుగులతో టాప్ స్కోరర్ కొనసాగుతుండగా.. పంత్ 425 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. కేఎల్ రాహుల్ 375 పరుగులతో మూడో స్థానంలో నిలిచాడు. అతి త్వరలోనే రాహుల్.. శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి టీమిండియా టాప్ బ్యాటర్‌గా నిలుస్తాడని ఒవైస్ షా అన్నాడు. తాజాగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన ఈ ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.'ప్రస్తుతం కేఎల్ రాహుల్.. విరాట్ కోహ్లీకి ప్రత్యామ్నాయ ఆటగాడిగా మారాడనిపిస్తోంది. కోహ్లీ క్రీజులో ఉన్నప్పుడు అతనే ప్రధాన బ్యాటర్‌గా ఉండేవాడు. అప్పుడు రాహుల్ సాధారణ బ్యాటర్‌గానే కొనసాగేవాడు. కానీ ఇప్పుడు రాహుల్ ప్రధాన బ్యాటర్‌గా మారాడు. వాస్తవానికి అతను రాణించాల్సిన సమయం ఇదే. విరాట్ కోహ్లీ లేకుండా జరుగుతున్న తొలి సిరీస్ ఇది. శుభ్‌మన్ గిల్ కూడా అద్భుతంగా ఆడాడు. అతను ఇలా ఆడుతాడని నేను అస్సలు ఊహించలేదు. శుభ్‌మన్ గిల్ కంటే కేఎల్ రాహుల్‌పైనే టీమిండియా నమ్మకం పెట్టుకోవచ్చు.కోహ్లీ తరహాలో రాణించగలిగే సత్తా రాహుల్‌కు ఉందనేది నా అభిప్రాయం. అతని టెక్నిక్, టెంపర్‌మెంట్ అద్భుతం. మరో 10-15 మ్యాచ్‌ల్లో రాహుల్.. శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టేస్తాడు. మరో 12 నెలల సమయంలో అతను పరుగుల వరద పారించి టీమిండియా సూపర్ స్టార్‌గా ఎదుగుతాడు.'అని ఒవైస్ షా పేర్కొన్నాడు.లీడ్స్‌లో శతకం(137) బాదిన కేఎల్ రాహుల్.. లార్డ్స్‌లో 100 మరో శతకం సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దాంతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకంజలో నిలిచింది. ఇరు జట్ల మధ్య జులై 23 నుంచి నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది.





## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ.. ఆల్‌టైమ్ రికార్డ్!

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మూడు ఫార్మాట్లలో 900 ప్లస్ రేటింగ్ పాయింట్స్ అందుకున్న తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. తాజాగా ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ రేటింగ్ పాయింట్స్ ఐసీసీ అప్‌డేట్ చేసింది. 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దాంతో కోహ్లీ అరుదైన ఫీట్ సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్ 937 కాగా.. వన్డేల్లో 911 పాయింట్స్.ఆల్ టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సూర్యకుమార్ యాదవ్ 909 రేటింగ్ పాయింట్స్‌తో మూడో స్థానంలో నిలిచాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయం తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్‌కు కూడా వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో 125 అంతర్జాతీయ టీ20లు ఆడి 48.69 సగటు, 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీతో పాటు 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 123 టెస్ట్ మ్యాచ్‌ల్లో 46.35 సగటుతో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలు ఉన్నాయి. వన్డే ఫార్మాట్‌లో కొనసాగుతున్న కోహ్లీ.. ఇప్పటికే 51 శతకాలతో 14000 పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో శతకాలు నమోదు చేసిన అతి తక్కువ బ్యాటర్లలో కోహ్లీ ఒకడు.విరాట్ కోహ్లీ 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకున్నాడు. వన్డే ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు టీ20 ప్రపంచకప్ కూడా గెలిచాడు. డబ్ల్యూటీసీ టైటిల్ ఒక్కటే అతని కెరీర్‌కు లోటుగా మిగిలిపోయింది. రెండు సార్లు ఫైనల్ ఆడినా టైటిల్ దక్కలేదు.




## వాష్టింగన్ సుందర్ బలుపు మాటలే టీమిండియా ఓటమికి కారణం: జోస్ బట్లర్

ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌లో టీమిండియా ఓటమికి టాపార్డర్ వైఫల్యం కారణమని అందరూ భావిస్తున్నారు. కానీ ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ మాత్రం.. వాషింగ్టన్ సుందర్ రెచ్చగొట్టే ప్రసంగమే టీమిండియా ఓటమికి ప్రధాన కారణమని తెలిపాడు. నాలుగో రోజు ఆట అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్కై స్పోర్ట్స్‌తో వాషింగ్టన్ సుందర్ మాట్లాడిన మాటలు ఇంగ్లండ్ ఆటగాళ్లను రెచ్చగొట్టాయని, మ్యాచ్ గెలవాలనే కసిని పెంచాయని అభిప్రాయపడ్డాడు. వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఈ కుర్రాడి పని పట్టండని కోచ్ మెక్‌కల్లమ్ సైగలు కూడా చేశాడని తెలిపాడు.ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు రవీంద్ర జడేజా పోరాడినా ఫలితం లేకపోయింది. ఈ గెలుపుతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది.ఈ మ్యాచ్ నాలుగో రోజు ఆటలో నాలుగు వికెట్లతో చెలరేగిన వాషింగ్టన్ సుందర్‌ను అధికారిక బ్రాడ్‌కాస్టర్ ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా సుందర్ మాట్లాడుతూ.. ఈ మ్యాచ్‌లో టీమిండియా సునాయసంగా విజయం సాధిస్తుందని చెప్పాడు. ఐదో రోజు లంచ్ తర్వాతే భారత్ విజయం పూర్తవుతుందని తెలిపాడు. తమకు సాలిడ్ బ్యాటింగ్ లైనప్ ఉందన్నాడు. ఈ వ్యాఖ్యలే ఇంగ్లండ్ ఆటగాళ్లను రెచ్చగొట్టాయని బట్లర్ తెలిపాడు. తాజాగా ఈ మ్యాచ్ ఫలితంపై ఓ యూట్యూబ్ షోలో మాట్లాడిన జోస్ బట్లర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'వాషింగ్టన్ సుందర్ చేసిన కామెంట్స్.. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ ఆటగాళ్లను ప్రేరేపించాయి. ఎలాగైనా మ్యాచ్ గెలవాలనే కసిని కలిగించాయి. వాషింగ్టన్ సుందర్ కామెంట్స్ గురించి విన్న తర్వాత.. నిజంగా అతను అలా అన్నాడా? అనిపించింది. భారత్ విజయం సాధిస్తుంది. మేం 2-1తో ఆధిక్యం సాధిస్తామని ఎంతో నమ్మకంతో సుందర్ అనడం వీడియోలో కనిపించింది. బహుషా అతను పొరబాటున ఈ వ్యాఖ్యలు చేశాడేమోనని అనుకున్నా. గెలవాలని ఆశిస్తున్నానని చెప్పబోయి గెలుస్తామని తప్పుగా పలికాడని భావించా. అయితే ఈ వీడియోను ఎవరో ఒకరు డ్రెస్సింగ్ రూమ్‌లో చూపించి ఉంటారు.




# కాఫీ తాగడం మానేస్తున్నారా? ఒక్కసారిగా మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!



చాలా మందికి కాఫీ లేకుండా రోజు మొదలవుతుందని చెప్పొచ్చు. ఉదయాన్నే కాఫీ తాగడం చాలామందికి ఒక అలవాటు, కొందరికి అయితే అదొక నిత్యక్రియ. కెఫీన్ మనల్ని ఉత్సాహంగా ఉంచుతుంది, మనస్సును చురుకుగా చేస్తుంది. కాఫీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు కొన్ని అనర్థాలూ ఉన్నాయి. కాఫీని మానేస్తే మన ఆరోగ్యంపై చాలా ప్రభావం ఉంటుంది. అయితే, కాఫీ తాగడం పూర్తిగా మానేయాలనుకుంటే మొదట్లో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి, కానీ దీర్ఘకాలంలో కొన్ని గణనీయమైన మార్పులు కూడా కనిపిస్తాయి. 1. శరీరంలో డిటాక్స్ ప్రక్రియ: కాఫీ తాగడం మానేయడం వల్ల కెఫిన్‌ను శరీరం పూర్తిగా వదిలించుకుంటుంది. ఇది డిటాక్స్‌కు సహాయపడుతుంది. కాఫీ అనేది సహజంగా డీహైడ్రేషన్ కారణం కావడంతో, కాఫీ మానేయడం వల్ల శరీరానికి తగినంత నీరు అందుతుంది. " కాఫీ తాగడం వల్ల ఇన్ని నష్టాలున్నాయా..?" 2. నిద్రలో మెరుగుదల: కాఫీలోని కెఫిన్ నిద్రను ప్రభావితం చేస్తుంది. కాఫీని మానేయడం వల్ల నిద్ర గుణాత్మకంగా మెరుగవుతుంది. కాఫీ తీసుకునే వారు తరచుగా నిద్రలో ఆటంకం ఎదుర్కొంటారు. కాఫీ మానేయడం వల్ల నిద్రనక దృఢమైన స్థితి లభిస్తుంది. మరింత ప్రశాంతంగా నిద్రపోవచ్చు. 3. మానసిక ఉద్రిక్తత తగ్గడం: కాఫీ మానేయడం వల్ల కొంతమంది మానసిక శాంతిని పొందుతారు. అధిక కాఫీ సేవనం ఎంజైటీని పెంచుతుంది. కాఫీని మానేసిన తర్వాత మానసిక ఒత్తిడి తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. కొంతమందిలో కాఫీ ఆందోళనను పెంచుతుంది. కాఫీ మానేస్తే, ఆందోళన తగ్గే అవకాశం ఉంది. 4. తక్కువ గుండె స్పందన: కాఫీ తీసుకునే వారిలో గుండె స్పందన ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. కాఫీ మానేయడం వల్ల గుండె స్పందన సాధారణ స్థితికి చేరుకోవచ్చు. కొంతమందికి కాఫీ తీసుకోవడం వల్ల ఆమ్లత్వం (ఆసిడిటీ), గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు ఉంటాయి. దీనిని మానేయడం ద్వారా ఇలాంటి సమస్యలు తగ్గుతాయి. " రాత్రిపూట టీ తాగితే ఏమౌతుందో తెలుసా..?" 5. మూడ్ స్వింగ్‌లకు ఎదురయ్యే అవకాశం: కాఫీ మానేసిన కొద్ది రోజులు మూడ్ స్వింగ్‌లు రావచ్చు. ఇది కాఫీకి అలవాటు పడిన శరీరం ఆ అలవాటు విడిచిపెట్టే ప్రక్రియలో ఉండటం వల్ల జరుగుతుంది. కాఫీ మానేసినప్పుడు శరీరం సహజంగా అలసట అనుభూతి చెందుతుంది. ఇది శరీరం కాఫీ లేకుండా సహజ స్థాయిలో ఎడ్జస్ట్ అవుతున్న సూచన. కొద్ది రోజుల్లో ఇది సాధారణ స్థితికి వస్తుంది. కాఫీ మానేయడం వల్ల మొదట్లో కొన్ని ప్రతికూలతలు ఉండవచ్చు కానీ, దీర్ఘకాలంలో శరీరానికి ఆరోగ్యకరమైన మార్పులు కనిపిస్తాయి. కాఫీని మానేయాలని అనుకునే వారు దీనిని శ్రద్ధగా, స్థిరంగా ప్లాన్ చేసుకోవడం ఉత్తమం

# పొద్దుతిరుగుడు గింజల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలు!

మనకు ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే వాటిల్లో పొద్దుతిరుగుడు గింజలకు ఒక మంచి స్థానం ఉంది. పొద్దు తిరుగుడు గింజల్లో క్యాలరీలు, ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వు, పిండి పదార్థాలు, ఫైబర్ ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది. శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల వచ్చే నష్టాలనుండి మన శరీరాన్ని కాపాడుతుంది. పొద్దు తిరుగుడు గింజలతో గుండె ఆరోగ్యం పొద్దుతిరుగుడు విత్తనాలలో బి విటమిన్ సమృద్ధిగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలలో థయామిన్, రిబోఫ్లావీన్, నియాసిన్ ఉంటాయి. ఇవి మన శరీరాన్ని అనేక విధాలుగా రక్షిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలు ముఖ్యంగా మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తనాళాలలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో పొద్దుతిరుగుడు గింజలు కీలక భూమిక పోషిస్తాయి. "హబీనిబష్ట్రతినివ ఎతిబిజీఎతిని: సన్‌షైన్ విటమిన్ గురించి మీకు తెలుసా..? ఎప్పుడు, ఎలా లభిస్తుందంటే.." పొద్దు తిరుగుడు గింజలతో యవ్వనంగా పొద్దుతిరుగుడు గింజల్లో విటమిన్ ఈ పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన శరీరంలో కోల్పోతున్న కొలాజిన్ ఉత్పత్తికి దోహదం చేసి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పొద్దుతిరుగుడు గింజలను నిత్యం తీసుకుంటే చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. పొద్దుతిరుగుడు గింజల్లో ఉండే ప్రోటీన్, ఫైబర్ కారణంగా మన కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఇది మనను అతిగా తినడం నుండి నివారిస్తుంది. ఫలితంగా మనం ఆరోగ్యకరంగా బరువు తగ్గే అవకాశం కలుగుతుంది. పొద్దు తిరుగుడు గింజలతో ఎముకల దృఢత్వం పొద్దుతిరుగుడు గింజలలో ఉండే విటమిన్ ఈ తోపాటు, యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా మన కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మనల్ని ఒత్తిడి నుంచి కాపాడుతుంది. పొద్దుతిరుగుడు గింజల్లో మెగ్నీషియం, కాల్షియం, మరియు కాపర్ పుష్కలంగా ఉండడం వల్ల ఇది ఎముకల



బలాన్ని పెంచుతుంది. ఎముకలు దృఢంగా ఉండేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థకు, డయాబెటిస్ కంట్రోల్ కు బెస్ట్ ఫుడ్ పొద్దు తిరుగుడు గింజల్లో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ కారణంగా మన మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ఇది మన బ్రెయిన్ ఫంక్షన్ కు ఎంతగానో దోహదం చేస్తుంది. పొద్దుతిరుగుడు గింజల్లో ఉండే డైటరీ ఫైబర్ కారణంగా మన జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు ఇది ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?" పొద్దు తిరుగుడు గింజలతో ఈ సమస్యలకు చెక్ పొద్దుతిరుగుడు గింజలలో ఉండే పోషకాలు పురుషుల పునరుత్పత్తి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇక మహిళలలో కూడా మూడ్ స్వింగ్స్, రుతుక్రమ సమస్యలను తగ్గించడంలో దోహదం చేస్తాయి. పొద్దుతిరుగుడు గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్ మనల్ని క్యాన్సర్ నుండి కాపాడతాయి. మన జుట్టు ఆరోగ్యాన్ని కూడా పొద్దు తిరుగుడు గింజలు మెరుగుపరుస్తాయి. అయితే పొద్దుతిరుగుడు గింజలను ఎక్కువ మోతాదులో తినడం మంచిది కాదు. దీనివల్ల అనేక ఇబ్బందులు రావచ్చు.

# సన్‌షైన్ విటమిన్ గురించి మీకు తెలుసా..? ఎప్పుడు, ఎలా లభిస్తుందంటే..

శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో విటమిన్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. రోగనిరోధక శక్తిని అందించడంతో పాటు శరీర పనితీరుకు మద్ధతిస్తాయి. మనకు పలు రకాల విటమిన్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా విటమిన్లను శరీరంలోకి పంపిచవచ్చు. అయితే విటమిన్ ఆ ఇతర వాటికి కొంత భిన్నంగా ఉంటుంది. విటమిన్ ఆ ని సన్‌షైన్ విటమిన్ గా కూడా పిలుస్తారు. శక్తివంతమైన ఎముకలు, రోగనిరోధక వ్యవస్థ మద్దతుతో పాటు శరీర సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకంగా వ్యవహరిస్తుంది. ఈ ముఖ్యమైన పోషక పదార్థం కాల్షియం మరియు ఫాస్ఫరస్‌ను శరీరం గ్రహించడంలో సహాయపడుతుంది. ఇవి ఎముకల ఆరోగ్యం మరియు కండరాల పనితీరు కోసం అత్యంత అవసరమైనవి. "చలి




పెరుగుతోంది.. చర్మాన్ని పొడిబారకుండా రక్షించుకోండిలా!" సూర్యకాంతి విటమిన్ ఆకి సహజ మూలం. శరీరానికి సూర్యరశ్మికి తగిలినప్పుడు చర్మం ద్వారా విటమిన్ ఆ ఉత్పత్తి అవుతుంది. చర్మం రకం మరియు భౌగోళిక ప్రదేశం ఆధారంగా వారానికి కొన్ని సార్లు 10-30 నిమిషాల పాటు శరీరం సూర్యకాంతిని సంగ్రహించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. విటమిన్ ఆ తగినంత స్థాయిలో ఉంటేనే ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే రోగ నిరోధక వ్యవస్థను కూడా పూర్తిగా పనిచేయగలుగుతుంది. అయితే ఎప్పుడు పడితే అప్పుడు ఎండలో నిలబడటం వల్ల ఉపయోగం ఉండదు సరికదా చర్మం అనారోగ్యం పాలవుతుంది. ఉదయం లేదా సాయంత్రం వేళ జఎ కిరణాల ప్రభావం తక్కువగా ఉన్న సమయం మంచిదిగా భావించవచ్చు. ఉదయం 8 లోపు లేదా సాయంత్రం 4 తర్వాత సూర్య కాంతి శరీరానికి తగిలేలా ఎండలో గడపవచ్చు. దీంతో దాన్ని శరీరం గ్రహించి విటమిన్ ఆని తయారు చేసుకుంటుంది. అలా తయారు చేసుకున్న విటమిన్‌ను పలు అవసరాలకు ఉపయోగించుకుంటుంది. రేణూదేశాయ్ చేసిన మంచిపని.! పవన్ కళ్యాణ్ కు మరాఠీ నేర్పిన మాజీ భార్య.! ।ానివతినిటతిజీ ఎవశ్రీబీణబీ అంతేకాకుండా పలు ఆహార పదార్థాల్లో కూడా విటమిన్ ఆ సమృద్ధిగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాల్మన్ మరియు ట్యూనా వంటి కొవ్వు కలిగిన చేపలు, కోడ్ లివర్ ఆయిల్‌లో ఈ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. వీటితో పాటు పాలు, నారింజ రసం, మరియు సీరియల్స్ వంటి ఫోర్టిఫైడ్ ఆహారాలు కూడా విటమిన్ ఆను శరీరానికి అందిస్తాయి. ముఖ్యంగా తగినంత సూర్యరశ్మి లభించని వారికి ఇవి సహాయపడతాయి.

# ఖాళీ కడుపుతో ఈ ఒక్క జ్యూస్ తాగితే చాలు.. ఫ్యాట్ మొత్తం కరిగిపోవాల్సిందే!




గోధుమ గడ్డి జ్యూస్‌ను ఆరోగ్యానికి మేలునిచ్చే "సూపర్ ఫుడ్"గా భావిస్తారు. ఎందుకంటే ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ జ్యూస్ పలు పోషకాలతో నిండి ఉండటమే కాకుండా, శరీరాన్ని శక్తివంతంగా శుభ్రపరచే సహజ మార్గాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఖాళీ కడుపుతో గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యానికి అనేక లాభాలు కలుగుతాయి. 1. డీటాక్సిఫికేషన్‌లో సహాయపడుతుంది గోధుమ గడ్డి జ్యూస్ అద్భుతమైన డీటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది లివర్‌ను శుభ్రం చేయడంలో సహాయపడుతుంది, శరీరంలో నిల్వైన హానికరమైన టాక్సిన్లను తొలగిస్తుంది. దీని వలన శరీర శుద్ధి ప్రాసెస్ వేగవంతం అవుతుంది. గోధుమ గడ్డి జ్యూస్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ప్రత్యేకంగా డయాబెటిక్ పేషంట్లకు మేలైన ఆహారంగా భావించబడుతుంది. "కాఫీ తాగడం మానేస్తున్నారా? ఒక్కసారిగా మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!" 2. రక్తం శుభ్రపరుస్తుంది గోధుమ గడ్డి జ్యూస్‌లో అధిక శాతం కలిగిన రక్తాన్ని శుభ్రం చేస్తుంది. ఇది రక్తంలో ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది, అందువల్ల రక్త ప్రవాహం మెరుగవుతుంది. మానసిక ఉల్లాసాన్ని మెరుగుపరచడంలో మరియు ఆందోళన, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే పోషకాలు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. 3. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది ఈ జ్యూస్ ప్రోబయాటిక్స్ సమృద్ధిగా కలిగి ఉండి జీర్ణశక్తిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది పొట్టలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను పెంచి, ఆమ్లజనక సమస్యలు, గ్యాస్, మరియు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. 4. రోగనిరోధక శక్తిని పెంచుతుంది గోధుమ గడ్డి జ్యూస్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తక్కువ చేసి, ఇన్ఫెక్షన్లకు ఎదుర్కొనే శక్తిని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. "కాకరకాయతో కలిపి ఈ ఆహారాలు అస్సలు తినొద్దు.. ఎంత డేంజరంటే?" 5. చర్మ ఆరోగ్యం కోసం గోధుమ గడ్డి జ్యూస్‌లో ఉండే పౌష్టికాలు చర్మానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇది చర్మం మెరిసిపోవడానికి సహాయపడుతుంది. పింపుల్స్, మచ్చలు, మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గిస్తుంది. జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది. 6. బరువు తగ్గడంలో సహాయపడుతుంది గోధుమ గడ్డి జ్యూస్ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఇది మెటబాలిజం వేగాన్ని పెంచుతుంది, శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది, అదే సమయంలో ఫ్యాట్‌ను తొలగిస్తుంది. గోధుమ గడ్డి జ్యూస్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది ఆకలిని తగ్గించి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఖాళీ కడుపుతో గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల కొంతమందికి వికారం, వాంతులు వంటి అనారోగ్యాలు కలగవచ్చు. కనుక ప్రారంభంలో కొద్దిగా జ్యూస్ తీసుకోవాలి, ఒకేసారి అధిక పరిమాణం తీసుకోవడం మంచిది కాదు. శుద్ధమైన గోధుమ గడ్డి మాత్రమే ఉపయోగించాలి. గర్భిణీ మహిళలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టరు సలహా తీసుకోవాలి.

# చలి పెరుగుతోంది.. చర్మాన్ని పొడిబారకుండా రక్షించుకోండిలా!

నవంబర్ మాసం పూర్తయి డిసెంబర్ మాసం కూడా వస్తోంది. ఇక చలి ఇప్పటికే చంపేస్తుంది. ముందు ముందు డిసెంబర్, జనవరి నెలలలో విపరీతంగా చలి ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఇప్పటికే శీతాకాలం కారణంగా చర్మం పొడి బారటం ప్రధానంగా కనిపిస్తుంది. శీతాకాలంలో చర్మం పొడిబారకుండా ఉండేందుకు ఖచ్చితంగా తగిన జాగ్రత్తలను తీసుకోవాలి .మన వంటింటి చిట్కాలతోనే మన చర్మాన్ని కాపాడుకోవచ్చు. అవేమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చలికాలం చర్మ సంరక్షణా చిట్కాలు శీతాకాలంలో చర్మం పొడిబారి బారకుండా ఉండేందుకు కొబ్బరి నూనెను ఉపయోగించడం మంచిది. కొబ్బరి నూనె పొడిబారిన చర్మానికి కావలసిన తేమను అందించి చర్మం సాఫ్ట్ గా ఉండేలా చేస్తుంది. కొబ్బరి నూనెలో ఉండే ఫ్యాటీ యాసిడ్ చర్మానికి మెరుపును ఇస్తుంది. ఇక శీతాకాలంలో చర్మ సౌందర్యం కోసం, చర్మం తేమగా మృదువుగా ఉండడం కోసం పాలను ఉపయోగిస్తే మంచిది. పాలలో దూది నానబెట్టి ముఖంపైన అద్దితే చర్మం తాజాగా కనిపిస్తుంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" ఇంట్లో ఉండే వీటితో చర్మానికి నిగారింపు ఇక శీతాకాలంలో చర్మం పొడిబారి పగిలిపోయి అసహ్యంగా కనిపించకుండా తేనెను అప్లై చేయడం కూడా ఎంతో మంచిది. పొడిబారిన చర్మంలో తేమదనాన్ని సంతరించుకునేలా తేనె బాగా పనిచేస్తుంది. తేనెను ఒక పల్చని పొరలా చర్మంపై అప్లై చేయడం వల్ల మన చర్మం సున్నితత్వాన్ని, నిగారింపును సొంతం చేసుకుంటుంది. శీతాకాలంలో చర్మం తేమ కోసం ఇలా చెయ్యండి ఇక శీతాకాలంలో చర్మాన్ని కాపాడుకునేందుకు కీరదోస చాలా బాగా పనిచేస్తుంది. కీరదోస చర్మాన్ని చల్లగా ఉంచడమే కాకుండా, చర్మం లో తేమని పెంచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చాలామంది శీతాకాలంలో చల్లగా ఉండడం వల్ల ఎక్కువగా నీరు తాగరు. దీనివల్ల శరీరం డి హైడ్రేడ్ అయ్యి చర్మం పొడి బారుతుంది. చర్మాన్ని తేమగా ఉంచడానికి ప్రతిరోజు తగినంత నీటిని తప్పనిసరిగా తాగాలి. 5 5 అలోవెరా జెల్, పెట్రోలియం జెల్లీలతో చర్మం నిగారింపు ఇక శీతాకాలంలో పొడి చర్మం వల్ల కలిగే ఇబ్బందుల నుండి అలోవెరా జెల్ ఉపశమనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్ చర్మాన్ని సహజంగా తేమతో ఉంచి పొడిబారడం నుండి కాపాడుతుంది. శీతాకాలంలో పెట్రోలియం జెల్లీ కూడా చర్మం పొడిబారకుండా రక్షణ నిస్తుంది. ఇక శీతాకాలంలో చర్మం పొడిబారకుండా నిగారింపును సొంతం చేసుకోవాలంటే పైన పేర్కొన్న చిట్కాలను ట్రై చేసి చూడండి.






# ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## కన్నప్ప బ్యూటీ నటి ప్రీతి ముకుందన్.




ఇటీవల వచ్చిన 'కన్నప్ప'తో ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు నటి ప్రీతి ముకుందన్. ఆ సినిమాలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ కీలకపాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ప్రీతి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్ అని అన్నారు.కన్నప్ప లాంటి భారీ ప్రాజెక్ట్‌లో అనుకోకుండా అవకాశం వచ్చింది. కొన్నిసార్లు మన ప్రమేయం లేకుండా ఇలాంటి పెద్ద సినిమాలు మనల్ని వెతుక్కుంటూ వస్తాయి. సవాలుగా ఉండే పాత్రలంటే నాకు ఇష్టం. అవి కష్టంగా ఉన్నప్పటికీ గుర్తింపు తెస్తాయి. అలాంటి పాత్రలు ఉంటే ఆడిషన్ ఇవ్వడానికి సిద్ధమే. కన్నప్పలో ప్రభాస్‌తో (సశశిరశ) కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ పాజిటివిటీ–ఉంటు–ంది. ఆయన ప్రత్యేకత స్క్రీన్‌పై కూడా స్పష్టంగా కనిపించింది. నిజ జీవితంలోనూ ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్. ఆయన పాన్ ఇండియా స్టార్ అయినప్పటికీ సాధారణంగా ఉంటారు. ఎవరినీ చిన్నచూపు చూడరు. సెట్‌లో అందరినీ గౌరవిస్తారు‘ అని ప్రీతి ముకుందన్ చెప్పారు.మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప'లో ప్రభాస్ రుద్ర అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. వీరిద్దరి మధ్య సంభాషణలు సినిమాకే హైలైట్‌గా నిలిచి ఆకట్టు–కున్న విషయం తెలిసిందే. ఇక 'ఓం భీమ్ బుష్'తో టాలీవుడ్‌కు పరిచయమైన ప్రీతి ముకుందన్ 'కన్నప్ప'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం 'మైనే ప్యార్ కియా'లో నటిస్తున్నారు. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం ఆగస్టు 29న విడుదల కానుంది.




# సినిమా వదిలేస్తానని ఏడ్చేశా: నటి ఇలియానా



'దేవదాసు' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయిన ఇలియానా బ్యూటీ– తన అందంతో , నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దాంతో ఈ మూవీ తర్వాత నుంచి ఈమెకు అదిరిపోయే రేంజ్ క్రేజీ సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. కానీ ఇండస్ట్రీలో హీరోయిన్ ల కెరీర్ గురించి తెలియంది కాదు.. అవకాశాలు వచ్చినట్లే వచ్చి ఆగిపోతాయి. ఇలియాన విషయంలో కూడా ఇదే జరిగింది. దీంతో ఈ అమ్మడు బాలీవుడ్ లోకి ఎంట్రీ– ఇచ్చి అక్కడ కూడా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రజంట్ ఇండస్ట్రీక్రి దూరంగా ఉండి.. తల్లి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇలియానా సినీ ప్రయాణంలో ఒక కీలక మలుపు గురించి పంచుకుంది.. సినీ రంగం బాహ్యంగా గ్లామరస్‌గా కనిపించినా, వాస్తవానికి చాలా ఒత్తిడులు, భావోద్వేగాలతో కూడి ఉంటుంది. ముఖ్యంగా 'దేవదాసు' సినిమా –టైమ్‌లో ఎదుర్కొన్న కష్టం ఎప్పటకి మర్చిపోలేను. ఫస్ట్ సినిమా కావడం వల్ల, సెట్స్‌లో కొత్త వాతావరణం, భాష, వర్క్ కల్చర్ వల్ల ఒత్తిడి ఎక్కువయ్యింది. దీంతో మా అమ్మకి ఫోన్ చేసి 'సినిమా వదిలేస్తానని' ఏడ్చిన.. ఆ సమయంలో తల్లి ధైర్యం చెప్పడం వల్లే ఆమె ఆ సినిమాను పూర్తి చేయగలిగాను. ఈ సంఘటన నా జీవితాన్ని మార్చేసింది. అదే సినిమా నన్ను స్టార్ గా నిలిపింది.ఒత్తిడిలోనూ ధైర్యంగా ముందుకెళ్లడం ఎంత అవసరమో,మన కుటు–ంబ సభ్యుల మద్దతు కూడా అంతే ముఖ్యం' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# హరిహరవీరమల్లు రన్‌టైమ్ ఫిక్స్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా చిత్రం 'హరి హర వీరమల్లు'. ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిన్నారు. ఇటీవల రిలీజ్ చేసిన హరిహర వీరమల్లు థియేట్రికల్ –ట్రైలర్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. మొత్తం 162 నిముషాల అనగా రెండు గంటల 42నిమిషాల రన్ –టైమ్ తో యూ/ఎ సర్టిఫికెట్ తో ఫైనల్ వర్షన్ ను లాక్ చేసారని సమాచారం. సినిమా వీక్షించిన సెన్సార్ టీమ్ నుండి హరిహర టీమ్ కు ప్రశంసలు లభించాయి. చారిత్రక నేపథ్యాన్ని చక్కగా చుపించారని దర్శకుడిని అభినందించారని తెలుస్తోంది. చాలా కాలంగా పవర్ స్టార్ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఆయన ఫ్యాన్స్ కు హరిహర ఒక ఫీస్ట్ లా ఉండబోతుందని యూనిట్ బలంగా నమ్ముతోంది. నేడు సెన్సార్ టీ–మ్ అభినందించడంతో వారి నమ్మకం రెట్టింపైంది. ఇదే జోష్ లో హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్ కు సన్నాహకాలు చేస్తున్నారు. అందుకోసం వైజాగ్ వేదిక కాబోతుంది. ఈ నెల 20న హరిహర ప్రీ రిలీజ్ వేడుకకు ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రాజామౌళి ముఖ్య అతిథిగా రానున్నారు.

# అగ్ర కథానాయికా వెలుగొందిన సరోజాదేవి

## ఎన్టీఆర్, ఎఎన్నార్ సరసన ఎన్నో సినిమాలు








అనుకోకుండా సినిమాల్లోకి వచ్చి అగ్ర కథానాయికగా ఎదిగారు సీనియర్ నటి బి.సరోజా దేవి. 13 ఏళ్ల వయసులోనే చిత్రసీమకి వచ్చి వందల సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 29 ఏళ్ల పాటు–వరుసగా 161 సినిమాల్లో హీరోయిన్‌గా నటించి చరిత్ర సృష్టించారు. 87 ఏళ్ల వయసులో ఆమె తుదిశ్వాస విడిచారు. ఒక్క గాసిప్ కూడా లేకుండా కెరీర్ మొత్తం గడవడం తన అదృష్టమని ఆమె గతంలో తెలిపారు. తన కెరీర్ గురించి సరోజాదేవి పలు ఇంటర్వ్యూల్లో పంచుకున్నారు.తానెప్పుడూ ఇండస్ట్రీలోకి రావాలని సరోజాదేవి అనుకోలేదు. ఓ కార్యక్రమంలో కన్నడ నిర్మాత కన్నప్ప భాగవతార్ ఆమెను చూసి కన్నడ సినిమాలో అవకాశమిచ్చారు. ఆ తర్వాత వరుసగా తెలుగు సినిమాల్లోనూ అవకాశాలు వచ్చాయి. ఎన్టీఆర్ సరోజను స్వయంగా తెలుగులోకి నటించేలా చేశారు. అయితే ఆమెకు నటనపై ఆసక్తి లేదని ఓ సందర్భంలో సరోజాదేవి చెప్పారు. అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే పరిశ్రమకి వచ్చినట్లు– చెప్పారు. ఆ తర్వాత భర్త శ్రీహర్ష కూడా పూర్తి సహకారం అందించారని తెలిపారు.

ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఒక్క గాసిప్ కూడా లేకుండా జీవితం గడవడం తన అదృష్టమని చెప్పారు. ఎవరూ తనపై కట్టుకథలు అల్లకపోవడం తాను చేసుకున్న పుణ్యమని అన్నారు. సరోజాదేవి చిన్నప్పుడు సన్యాసులను చూసి వారిలా తాను కూడా పెద్దయ్యాక సన్యాసినిగా మారాలని అనుకున్నారట. పేదలకు సేవ చేయాలని అనుకున్నట్లు చెప్పారు. కానీ, సినిమాల పుణ్యమాని మద్రాసుకు వచ్చేసినట్లు– చెప్పారు. వరుస సినిమాల్లో అవకాశాలు రావడంతో తన జాతకం మారిపోయిందన్నారు. కాళిదాసు అనే కన్నడ సినిమాలో మొదట అవకాశం వచ్చింది. ఆ తర్వాత తెలుగులో సీనియర్ ఎన్టీఆర్ నిర్మాతగా వ్యవహరించిన 'పాండురంగ మహత్యం'లో నటించాను. ఎన్టీఆర్ అంటే నాకెంతో భయం. ఆయన ముందు డైలాగు చెప్పడానికి కూడా భయపడేదాన్ని. ఆయనే నాకు తెలుగు నేర్పారు. ఎంతో ధైర్యాన్నిచ్చారు. అలాగే ఏయన్నార్ కాంబినేషన్‌లో 'ఆత్మబలం' సినిమాలోని 'చిటపట చినుకులు పడుతూ ఉంటే..' పాట నాకెంతో ఇష్టం. టీవీలో ఎప్పుడొచ్చినా చూస్తాను. ఈ సినిమాలో నా పాత్ర కంటే జగ్గయ్య పాత్ర ఎంతో కష్టమైనది. ఇదే సినిమాలో ఆయన నటించిన ఎక్కడికి పోతావు చిన్నవాడ పాట కూడా నాకు ఇష్టం. అందరూ నా మాటలు చాలా ముద్దుగా ఉంటాయని అంటారు. నేను సహజంగా మాట్లాడినా అలానే అనిపిస్తుంది. అదంతా ప్రేక్షకుల అభిమానం‘ అని తన కెరీర్ ప్రారంభ రోజులను, సినిమాలను గుర్తుచేసుకున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**